




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 61 వెల : 4 గురువారం 13 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

## అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు**
**రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు**
**మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్ని కల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్ప ంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధ వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవ కాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలు స్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

## సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం

**16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి**
**42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం**
**చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం**
**మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బం దికి వివరాలు అందజేయాలని సూచిం చారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం.

# ప్రారంభమైన మినీ మేడారం

## తరలివస్తున్న వేలాదిమంది భక్తులు

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండ మెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంబి ంచారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వ హిస్తారు.



జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రా ష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరా నున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు.

# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

## రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పను లకు దూరంగా ఉంటు న్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాల ను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశా త్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయా లి. ఉచితాల ద్వారా అలా జరుగు తోం దా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మా సనం వ్యాఖ్యానించింది. కేం ద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూ లన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్ర యులకు ఆశ్ర యం కల్పిం చడంతో పాటు పలు సమస్య లను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈస దర్భ ంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పం ది స్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పా టు పని చేస్తుందో తెలియజేయాలని కేం ద్రా న్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆ రు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.



**శివరాత్రికి శైవాలయాల్లో ఏర్పాట్లు**
**ఆలయ పరిసరాల్లో మద్యం అమ్మకాలపై దృష్టి**
**అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** మహా శివరాత్రి పర్వదినం నేపథ్యంలో అన్ని శైవక్షే త్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శైవాలయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆలయాల దగ్గర ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలి.

**ఆందోళన బాటలో ఆటో డ్రైవర్లు**
**ఇచ్చిన హామీల అమలుకు డిమాండ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హా మీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ.. తెలం గాణ ఆటో డ్రైవర్స్ ఐకాస ఆందోళనకు సిద్ధమవుతోంది. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల కార్యక్రమాలతో పాటు 24న అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఐకాస కన్వీనర్ వెంకటేశం తెలిపారు. ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్ట్

## ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుం దటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెల ంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్ర మత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కో దాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముం దస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుం టు న్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతిం చాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తు ందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలం గాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు.



# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

## మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయి ల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశాన వాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరు లైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.



# బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం

## బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే

**మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలం గాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. -పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు.

# నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

## తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు

**ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి**
**రాజకీయ పార్టీలతో భేటీఓ కుదరని ఏకాభిప్రాయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించోద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీ ల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబ డుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు? తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దారి కి అడ్డంగా విద్యుత్ స్తంభం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-** మండలంలోని పేట సన్నీ గండ్ల గ్రామ పరిధిలోని పోతురాజు గుట్టలో పాఠశాలకు వెళ్లే రహదారిలో విద్యుత్ స్తంభం అడ్డుగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పోతురాజు గుట్టలోని మండల పరిషత్ పాఠశాల లో ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు అంగన్వాడీ కేంద్రం ఉంది ప్రాంత విద్యార్థులు నిత్యం పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. నిర్లక్ష్యం కారణంగా రోడ్డుకి అడ్డుగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గడిపత్రి రమాదేవి పూర్ణయ్య తెలిపారు. పాఠశాలకు వెళ్లే రహదారిలో చెట్లు తొలగించి సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు.

# చేతిపంపు రక్షిత మంచినీరు నిరుపయోగంలో ఉన్న బోరింగ్ పంపు

## మరుగైపోతున్న చేతి బోరింగ్ పంపు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని బ్రహ్మనాయుడు జిల్లా ఉన్నత పాఠశాల లో ఉన్న చేతి పంపును బాగు చేయండి. ఉన్నత అధికారులు స్పందించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న చేతి పంపును మరమ్మతులు చేయించి, సురక్షితమైన మంచినీటిని అందించాలని విద్యార్థులు విద్యార్థినిలు కోరుకుంటున్నారు. కరెంటు ఉన్న లేకపోయినా వచ్చేది సమ్మర్ కాబట్టి వేసవికాలం లో చేతిపంపు చల్లటి నీరు అందిస్తుందని ఆరోగ్యానికి కూడా ఈ వాటర్ మంచిదని అందరికీ తెలుసు కానీ అలాంటి బోరింగ్ పంపు ను ఉపయోగించుకునే రీతిలో ఉన్నతాధికారులు చేయాలని విద్యార్థులు అంటున్నారు. పంపును గత ఆగస్టు వరకు 2024 లో వచ్చిన పంపు ఇప్పుడు పని చేయక బోరింగ్ కు రంధ్రాలు పడి నీరు ఆగిపోయాయి. లోతు



తక్కువ కావడంతో నిరు బోరింగ్ కు అందటం లేదు.కొంచెం లోతులోకి వెల్లిన ఇక రెండు పైపులు అదనంగా వేస్తే నీరు పుష్కలంగా అందుతాయని విద్యార్థులు అంటున్నారు.ఆ నీటి ద్వారా స్కూల్లో ఉన్న పిల్లలు అందరూ ఆ బోరు నీళ్లు తాగే వాళ్ళ ఈ నీటి ద్వారా మినరల్స్ కూడా శుద్ధి చేయబడతాయి. వ్యాధి బారిన పడకుండా స్వచ్ఛమైన నీరును అందిస్తుందని విద్యార్థులు అంటున్నారు. ఎంతోమంది కూడా ఈ బోర్ పంపులో దాహాన్ని తీర్చింది. ఈ చేతి పంపు ద్వారా ఎంతోమంది కి విద్యార్థులకు ఉపయోగపడుతుందని విద్యార్థులు అంటున్నారు. స్కూల్ ఆవరణంలో ఉన్న నిరుపయోగలలో ఉన్న చేతి పంపు బోరును బాగు చేయించండి. విద్యుత్ సరఫరా ఉన్న లేకపోయినా ఈ వాటర్ అందరికీ ఉపయోగపడుతుందని స్కూల్లో ఉన్న విద్యార్థులు అంటున్నారు. దయచేసి మా స్కూల్లో ఉన్న చేతి పంపు బోరును బాగు చేయించండి. ఉన్నత స్పందించి వెంటనే దీనికి మరమ్మతులు చేపించాలని కోరుతున్నాం.

# లెదర్ పార్క్ స్థల పరిశీలన చేసిన కొరియన్ బృందం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** వినుకొండ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు సారథ్యంలో వినుకొండకు పరిశ్రమలు తెచ్చి వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. దీనిలో భాగంగా వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద సర్వే నెంబర్ 1లో 98.20 ఎకరాల భూమి లెదర్ పార్క్ ఏపీఐఐసి కి కేటాయించారు. రీబక్, పుమా, నైక్ లాంటి ప్రముఖ కంపెనీల లెదర్ పరిశ్రమలు ఏర్పాటుకు బుధవారం జిల్లా అధికారుల ఆధ్వర్యంలో కొరియన్ బృందం స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బృందంతో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు , మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, బిజెపి నాయకులు లెనిన్ జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , ప్రజా ప్రతినిధులు, కూటమి నాయక అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ శ్రీమతి దీపాదాస్ మున్షి గారిని తెలంగాణ సీనియర్ కాంగ్రెసు నాయకులు ఏఐసిసి సభ్యులు బొడ్డిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిశారు

**హైదరాబాద్ :-**
తెలంగాణ సీనియర్ కాంగ్రెసు నాయకులు ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు బుధవారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ శ్రీమతి దీపాదాస్ మున్షి గారిని కలిశారు. తెలంగాణలో ప్రస్తుత రాజకీయాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రభుత్వ ప్రజా పథకాల అమలుపై తీరుపై నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు , నాయకుల పడుతున్న ఇబ్బందుల గుకించి ప్రత్యేకంగా కలసి మాట్లాడారు. తెలంగాణలో కష్టపడ్డ నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు , నాయకులకు ఇప్పటికి సరియైన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుట లేదని, తక్షణమే వారికి ప్రభుత్వ మరియ పార్టీ నియామకాల్లో గుర్తింపు అవకాశం ఇవ్వాలని కోరారు. అసలు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులకు గుర్తింపు అవకాశం రావడం లేదని ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ఇచ్చినంత గుర్తింపు మన కాంగ్రెస్ పార్టీ వారికి రావడంలేదని,పార్టీ మారకుండ చిరకాలంగా పనిచేస్తున్న వారికి సరియైన గుర్తింపులో సరియైన న్యాయం జరగక తీవ్ర మైన అసంతృప్తి,ఆవేదన నిరాశలతో ఉన్నారని తెలపారు.తెలంగాణ అన్ని జిల్లాల్లో మెజారిటీ శాసన సభ్యులు ఇతర పార్టీల నుండి వచ్చిన వారు ,లేదా కొత్తగా పార్టీలో వచ్చిన వారు కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులు గా ఎన్నికైన వారు ఉండటము వలన వారికి అసలు నిజమైన కాంగ్రెసు కార్యక్తలు, నాయకులు ఎవరనేది తెలియక ఇంకా తెలుసుకోలేక వారికి సంబంధించిన వారినే మీకు చూచిస్తున్నారని , మీరు శాసన సభ్యుల ఉత్తరాలు తీసుక రమ్మనడము వలన కూడా ఇబ్బందులు ఉంటున్నాయి.కొందరు శాసన సభ్యులు ఇప్పటికి జిల్లాల్లో నియోజకవర్గంలో ఒక అవగాహనకు రాలేకపోవడం వలన నిజమైన కాంగ్రెసు వారికి గుర్తింపు ఇచ్చే విషయమంలో ఇబ్బందులు వస్తున్నాయని తద్వారా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు కాంగ్రెసులో మరియు ప్రభుత్వం నియమించు పదవులలో సరియైన న్యాయం జరగడం లేదని ఈ సదూర ఆంతర్యాన్ని వెంటనే చక్కదిద్దాలని లేని యెడల రాబోయే రోజులలో పార్టీకి,ప్రభుత్వానికి మంచి జరగదని, అందుకే ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మంచి పనులు ,పథకాలను ప్రచారంలో సరిగ్గా చేయలేక పోతున్నామని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి శ్రీమతి దీపాదాస్ మున్షి గారికి తెలపారు. ఈ విషయంలో మీరు ఇన్‌చార్జి హెూదాలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి మరియు టిపిసిసి అధ్యక్షులతో మాట్లాడి నిజమైన కాంగ్రెసు వాదులకు న్యాయం జరుగు తగు విదంగాప్రయత్నం చేయాలని విజ్ఞాపన పత్రం ద్వారా కోరారు. పూర్తి విషయాలు విన్న తర్వాత ఆమె ఒక అవగాహన అనంతరము కాంగ్రెసు పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి శ్రీమతి దీపాదాస్ మున్షి గారు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలియపరిచిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవించి తప్పకుండ నిజమైన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు,



నాయకులకు న్యాయం జరుగు విధంగ ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలపారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పాస్ పుస్తకాలు




## మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు తొలగింపు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి పంపిణీ చేయాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది .భూముల రీసర్వే జరిగిన 8,680 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పేరిట ఇచ్చిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకొని, వాటిస్థానంలో కొత్తగా ముద్రించిన పుస్తకాలను ఇవ్వనుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబుకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివేదించారు. పాసుపుస్తకాలపై జగన్ బొమ్మలు ఉండటంతో వాటిని రైతులు తిరస్కరిస్తున్నారని చెప్పారు. మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు, పేర్లు తొలగించే కార్యక్రమం కూడా పూర్తవుతుందని తెలిపారు.రెవెన్యూ సదస్సులు, రీసర్వే గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఈ నెలాఖరు నాటికి మంత్రి పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి గారు.. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించరా?

## -పి.డి.ఎస్.యు.రాష్ట్రనాయకురాలు పి.అనుష, కేయూ కన్వీనర్ బాలు

**వరంగల్ :-** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాడి సంవత్సరంన్నర కాలం పూర్తికావోస్తున్న ప్పటికి నేటికీ రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు తీవ్రంగా ఆక్షేపించారు.బుధవారం కేయూ లో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ కమిటీ సమావేశం జరిగింది.ఈసందర్భంగా పి.అనూష, బాలు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యరంగాభివృద్ధి పట్ల, విద్యార్థుల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రాథమిక విద్యలో విద్యా హక్కు చట్టానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యూజీసీ ముసాయిదా- 2025 ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.




అలాగే అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నాయకులు గణేష్, యాదగిరి, హరికృష్ణ, గని, రాజశేఖర్, రాజకుమార్, సాయి, నాగరాజు, చందన, సాధన, మానస, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరిని సన్మానించిన తాడిపత్రి బీసీ సంఘం నాయకులు.

**తాడిపత్రి, ఫిబ్రవరి 12, ( న్యూస్ 9):**
తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరిని తాడిపత్రి బీసీ సంఘం నాయకులు బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ సంఘం నాయకులునాయి బ్రాహ్మణ సేవసంఘం పట్టణ అధ్యక్షుడు, ప్రెసిడెంట్ బి. రామకృష్ణ, యు. చిన్న వెంకటసుబ్బయ్య, టంగుటూరి వెంకటేశ్వర్లు,నబి రసూల్, హుస్సేన్ పీరా,



గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, మద్దిలేటి, సోషల్ మీడియా రజాక్, దస్తగిరి, మస్తాన్, ఆనందరావు, బాబా ఫక్రుద్దీన్ , అందరూ కలిసి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తెనపల్లి పట్టణం లోని శ్రీ రాఘవేంద్ర బాలకూటిర్ మరియు శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ కళాశాల టీచర్లతో సమావేశమైన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్న శాసన సభ్యులు కన్నా ఉపాధ్యాయులు ప్రతిభావంతులు మేధావులు అందరుకూడా జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతోటి గెలిపించాలని అభ్యర్థించారు.గత ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయుల పూర్తి మద్దతు ఇవ్వాలని కోరిన శాసన సభ్యులు రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి చిత్తశుద్ధితో పని చేస్తామని హామీ ఇచ్చిన కన్నా ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీనిధి ని తప్పుదారి పట్టించిన విచారణ అధికారులు

## గోప్యంగా సమావేశం డిఆర్డిఏ పిడి బాలు నాయక్ షాక్ కారంపూడి కి తగిలింది

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెంది ప్రతి గ్రూపులోను సభ్యురాలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం శ్రీనిధి ఏర్పాటు చేసింది. శ్రీనిధి ని కొందరు అధికారులు పక్కదారి పట్టించారు. గ్రూపులలో ఉన్న సంఘాలకు సభ్యులకు తెలియకుండా మండలంలో 44 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. 2023 సంవత్సరంలో మండలంలో మిరియాల, కారంపూడి తదితర గ్రామాలలో శ్రీనిధి నిధులు మాయమైనట్లు స్పష్టంగా అర్థమవుతుంది. డిఆర్డిఏ బాలు నాయక్ రెండు రోజుల క్రితం శ్రీనిధి నిధులలో అవినీతికి పాల్పడినట్లు ప్రభుత్వం గుర్తించి విధి నిర్వహణ లో నుండి దూరం చేయడంతో స్పందించిన ఉన్నతాధికారులు పల్నాడు జిల్లా మండలాలలో ప్రత్యేక టీం లను ఏర్పాటుచేసి శ్రీనిధి సంఘాలకు సంబంధించిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ తెలపాలని కమిటిలను ఏర్పాటు చేశారు. కారంపూడి లో వచ్చిన టీం మాత్రం గోప్యంగా గతంలో పనిచేసిన యానిమేటర్లను పిలిపించకుండా సమావేశం నిర్వహించి మమ అనిపించారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ



సంగం సహాయకురాలతో సమావేశం ఏర్పాటు చేసి ఫిబ్రవరి 28నాటికి గ్రామాలలో డ్వాక్రా గ్రూపు సంఘాలకు శ్రీనిధి నిధులను ప్రభుత్వ ఖాతాలోకి జమ చేసే విధంగా కృషి చేయాలని వారికి ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీనిధి మేనేజర్ పి శ్రీరామ్, వి సురేంద్ర, చారి, ఏపీఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు గారు.





**వరంగల్ జిల్లా :-12-02-2025** వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన కోడారి నగ్న - సొంబ శివకుమార్ గార్ల కుమార్తె చి.. రక్షిత నూతన వస్త్ర ఫలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి చిరంజీవి ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు. ఎమ్మెల్యే గారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళలో పవిత్ర స్నానం చేసిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్‌లి

## మహా కుంభమేళా సందేశం, ఒకటే మన భారతదేశం, అవిరళం మన గంగా ప్రవాహం, అవిభాజ్యం మన సమాజం.

**- బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ :-** ఈరోజు మహా కుంభమేళ ప్రయాగ్ రాజ్ ఘాట్ వద్ద మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా పవిత్ర స్నానం చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మహా శివుడిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్.మహా కుంభమేళ భారత సంస్కృతికి చిహ్నం...! దేశ రాష్ట్రపతి, ప్రధాని నుండి సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరు సగర్వంతో చెప్పుకునే అరుదైన వేడుక "మహా కుంభమేళా" కుల వర్గ వర్ణ ఆర్థిక లింగ భేదాలు లేకుండా సనాతన ధర్మ ఉపాసకులు సమైక్యంగా త్రివేణి సంగమం సాక్షిగా జరుపుకుంటున్న మహా కుంభమేళ భారత సాంస్కృతిక వైభవం నిత్య సజీవం అని మరోమారు ప్రపంచానికి చూపిందని అన్నారు.

# రాహుల్ గాంధీ పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## టిపిసిసి గీత సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



**వరంగల్** రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో చేతులు కలిపి లిక్కర్ స్కామ్ లో జైలు జీవితం గడిపిన వారికి రాహుల్ గాంధీని విమర్శించే నైతికత లేదు అని గుర్తు చేశారు మచ్చలేని నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లిక్కర్ స్కాం కవితమ్మ విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పైచేయి సాధించేందుకే కల్వకుంట్ల కవిత పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు తెలంగాణలో టీఆర్ఎస్ శకం ముగిసిందని ఉనికి కాపాడుకోవడానికి టీఆర్ఎస్ నాయకులు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని వెంకట రమేష్ గౌడ్ వ్యాఖ్యానించారు

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గత సెప్టెంబర్ నెలలో బెదిరింపులకు పాల్పడి, 20 లక్షల రూపాయల డిమాండ్ చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేసి, రిమాండు చేసిన కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్.

**కరీంనగర్, తేదీ 11-02-2025.** బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన కొత్తపల్లి పోలీసులు. నిందితుడు లండన్ లో ఉన్నట్లు విచారణ లో తేలగా గత అక్టోబర్ నెలలో లుక్ అవుట్ సర్కులర్ జారీ చేసిన అప్పటి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన మేడిపల్లి సత్యం గారికి గత సెప్టెంబర్ నెలలో 28వ తేదీన మధ్యాహ్నం మరియు రాత్రి సమయాల్లో అతనికి తెలియని నెంబర్ o447886696497 నుండి వాట్సాప్ ద్వారా ఫోన్ కాల్ వచ్చిందని, అందులో నిందితుడు కాల్ లో మాట్లాడుతూ తనకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని లేనియెడల తనను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి తన గౌరవానికి భంగం కలిగే చర్యలకు పాల్పడతానని మరియు తన ఇద్దరు పిల్లలను అనాధలు అయ్యేలా చేస్తానని బెదిరింపులకు గురిచేసినట్లు బాధితుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 339/2024 , భారతీయ న్యాయ సంహిత 308, 351(3), (4) , %నవష 3(1)(తి)(o),3(2) (ఖు) శీట వాజం ఉ వాం (భాగా) "వాఎవఆ౨ఎవత్"వాష్% 2015 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు పై విచారణ జరిపిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి లభించిన ఆధారాల ద్వారా నిందితుడు రంగారెడ్డి జిల్లా బోడుప్పల్ లోని భవానినగర్ కి చెందిన యాస అఖిలేష్ రెడ్డి (33) అని, ఇతడు ప్రస్తుతం లండన్ లో ఉన్నాడని, అక్కడినుండి బెదిరింపులకు పాల్పడ్డాడని తేలగా గత అక్టోబర్ నెలలో లుక్ అవుట్ తేలిందని సదరు నిందితుడిపై బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ద్వారా లుక్ అవుట్ సర్కులర్ జారీ చేశామని అప్పటి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపిన విషయం విదితమే. ఇదిలా ఉండగా నిందితుడు ఈ నెల 9వ తేదీ కర్ణాటక లోని బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నాడని, అది గమనించిన కర్ణాటక ఇమ్మిగ్రేషన్ అథారిటీ ఆఫ్ బెంగళూర్ అధికారులు నిందితుడైన యాస అఖిలేష్ రెడ్డి (33)ని అదుపులోకి తీసుకుని కొత్తపల్లి ఎస్సై కి సమాచారమిచ్చారు. ఎస్సై కొత్తపల్లి వెంటనే బయలుదేరి అక్కడికి చేరుకొని బెంగళూరు ఇమ్మిగ్రేషన్ అథారిటీ అధికారులను కలిసి నిందితుడిని సోమవారంనాడు అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకొచ్చామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు. నిందితుడిని కోర్టు లో హాజరు పరచగా గౌరవ మేజిస్ట్రేట్ నిందితుడికి రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు.సోషల్ మీడియా వేదికగా ఎవరినైనా బెదిరింపులకు పాల్పడిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్ తెలిపారు.




# మాజీ సీఎం ని కలిసిన పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ బుధవారం మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి బొకే అందజేసారు. పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షునిగా తనను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, పల్నాడు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ధన్యవాదములు తెలిపారు. పల్నాడు జిల్లాలో దళితులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు పయనించే విధంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు. కొమ్ము చంద్రశేఖర్ వెంట వైఎస్ఆర్సీపీ బీసీ నాయకులు బొంకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉచితాలు ఇస్తే ప్రజలు పనిచేసేందుకు ఇష్టపడరు : సుప్రీం కోర్ట్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది.పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది.ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్టవశాత్తు వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు" అని జస్టిస్ బీఆర్.గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కింద పరిచేలా, దురుద్దేశంతోనే ఆ వ్యాఖ్యలు: అల్లాబాద యాపై ముంబయిలో కేసు నమోదు కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచి స్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి ఈసందర్భంగా న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

# ఏపీ లో ఏప్రిల్ నుంచి పల్లెబాట

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** సీఎం చంద్రబాబు ఏప్రిల్ నుంచి పల్లెబాట పెట్టబోతున్నట్లు పేర్కొన్నారు. గ్రూప్-1, ఆపై స్థాయి అధికారులు ఏప్రిల్ నెల నుంచి గ్రామ పర్యటనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.గ్రామాల్లో రెండు నుంచి మూడు రోజులు గడిపితే కొత్త విషయాలు తెలుస్తాయని. పట్టణాల కన్నా గ్రామాలు మంచి స్థితిలో ఉన్నాయని, వాతావరణం, మౌలిక సదుపాయాలు కూడా మరింత మెరుగ్గా ఉన్నాయని సీఎం చంద్రబాబు చెప్పారు.ఒక్కో జిల్లాను ఒక్కో సీనియర్ అధికారి దత్తత తీసుకోవాలి. క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే వినూత్న ఆలోచనలు వస్తాయి. రాష్ట్రంలో 5 జోన్లు ఏర్పాటు చేస్తాం. అక్కడికి వెళ్లి కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన సమస్యల్ని పర్యవేక్షిస్తే చాలావరకు సమస్యలన్నీ పరిష్కారమవుతాయి అని సీఎం వెల్లడించారు. ఆర్థికేతర అంశాలన్నీ మీరు పరిష్కరించాలి. డబ్బులు లేవని పనులు నిలిపేయడం కాదు. పరిష్కారాన్ని గుర్తించాలన్నారు.ఉగాది రోజున పీ-4 విధానాన్ని ప్రారంభిస్తాం. ఈరోజు హ్యాపీ సండే కార్యక్రమాన్ని తీసుకొస్తాం. ఎన్నికల హామీలను ప్రాధాన్యంగా అమలు చేస్తాం. వయబులిటీ గ్యాప్ ఫండింగ్, పీపీపీ మోడల్ తదితర వనరులు అన్వేషించాలి. నిర్దిష్టమైన ప్రణాళికను అనుసరించాలి. జీఎస్డీపీ 15 శాతం వృద్ధిరేటు సాధిస్తే తప్ప ఆర్థిక పరిస్థితి మెరుగుపడదు. ప్రజల్లో మనపై అంచనాలు చాలా ఉన్నాయి. వాటిని సంతృప్తిపరచాలంటే వృద్ధిరేటు అధికంగా ఉండాలి' అని అన్నారు.

# రామేశ్వరంలో పూర్ణిమ సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం



**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 12** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా ప్రతినెల పౌర్ణమి రోజు అన్న వితరణలో భాగంగా ఈరోజు మాఘ పూర్ణిమ సందర్భంగా అన్నవితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గండె సురేష్ గుప్తా, నీల రవీందర్ హన్మాని మురళీధర్ గుప్తా గడ్డం ఆంజనేయులు, వీరేష్ ,అశోక్ పోల బాలరాజ్, గజవాడ యశ్వంత్ రాజ్, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

**విజయవాడ,ఫిబ్రవరి12:** విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎస్ఎస్‌కి దుర్గారావుకు ఫోన్ చేసి హోం మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలడం కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.

# ప్రాక్టీస్ చేయని తులసిబాబుకు 48 లక్షల చెల్లింపులు

**గుంటూరు,ఫిబ్రవరి12:** న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయని కామేపల్లి తులసిబాబును సీఐడీ కేసుల్లో లీగల్ అసిస్టెంట్‌గా నియమించి రూ.48లక్షలు చెల్లించడం సంచలనంగా మారింది. దీనిపై విచారణ కోసం ఏసీబీకి లేఖ రాయనున్నట్లు ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట 164 స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు ఆయన బుధవారం గుంటూరు జిల్లా జైలుకు వచ్చారు. కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న తులసిబాబును 2020 అక్టోబరు 6న లీగల్ అసిస్టెంట్‌గా నియమించారని, వాస్తవానికి తులసిబాబు 2021 అక్టోబర్‌లో ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారని రఘురామ తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడుదాం**
**వరంగల్ లో ఉత్సాహభరితంగా 2కే రన్**
**డ్రగ్స్ నిర్మూలనపై టీఎస్ జెయు పోరాటం అభినందనీయం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**వరంగల్, ఫిబ్రవరి 12(న్యూస్ 9):** యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా తమ వంతు బాధ్యతగా జర్నలిస్ట్ ల పక్షాన టీఎస్ జెయు చేస్తున్న కృషిని కొనియాడారు. వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని జన్మలకంటే మానవజన్మ ఎత్తడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి అనునిత్యం కృషి చేయాలన్నారు. కానీ కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకోవడం తీవ్రంగా కలిచి వేసిందన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు . మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల మన మానసికంగా, శారీరకంగా కుంగుబాటుకు లోనవుతామని తెలిపారు. డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని అన్నారు. డగ్స్ అలవాటు పడిన వారు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు సైతం రోడ్డు పడతాయన్న విషయం గురించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదిగి మంచి కుటుంబంతో సంతోషంగా బతకాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. దశలవారీగా అన్ని జిల్లాలలో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి అతిథులను స్వాగతించి శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు వరంగల్ ఏసిపి మందిరం నాయక్, ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ కెఎంసి ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి, సిఐలు గోపి,వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, నార్కోటిక్ సీఐ రవీందర్ , డిపిఆర్ఓ అయ్యూబ్ అలి, జూడ అసోసియేషన్ బాధ్యులు శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎన్సిసి, టీఎన్జీవోస్ మరియు యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని వర్గాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి రాజు వర్ధన్, రంజిత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జనగామ జిల్లా అధ్యక్షులు నరేందర్, సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల టిఎస్ జేయు యూనియన్ బాధ్యులు ముత్యం ముఖేష్ గౌడ్, మహమ్మద్ రియాజ్, జి ఆంజనేయులు, మెరుగు విష్ణుమోహన్ పాల్గొన్నారు. నాగపురి నాగరాజు, రావుల నరేష్,వరంగల్ జిల్లా కమిటీ బాధ్యులు కందికొండ మోహన్ ఆవునూరి కుమారస్వామి లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు,ఈద శ్రీనాథ్,బత్తుల సత్యం, నీరుటి శ్రీహరి, కౌడగాని మోహన్ రావు, అడప అశోక్ అవినాష్,భాగ్య రాజు, సురేష్, కమల్ రాజు పాల్గొన్నారు.

# వెలుగు మాజీ యానిమెటర్ చేతివాటం



**సుమారు ఐదు లక్షలు స్వాహా పోలీసులకు ఫిర్యాదు చేసిన డ్వాక్రా గ్రూప్ సభ్యులు**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** వెలుగు మాజీ యానిమెటర్ చేతివాటం ప్రదర్శించిన సంఘటన స్థానిక కారంపూడిలోని ఎస్సీ కాలనీలో జరిగింది. కారంపూడి పట ్టణంలోని ఎస్సీ కాలనీలోని భారతరత్న మహిళా పొదుపు గ్రూప్ లో మాజీ యానిమెటర్ జ్యోతి సుమారు 5 లక్షల రూపాయలు చేతివాటం చేసినట్లు గ్రూప్ సభ్యులు ఆలస్యంగా వెలుగులోకి తీసుకురావడంతో మండలంలో ప్రజలు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఈ ఘటనపై గ్రూపు సభ్యులు బుధవారం సాయంత్రం కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై కారంపూడి ఎస్సై వాసు సరైన విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఏపీఎం శివకుమార్ వివరణ కోరగా భారతరత్న గ్రూపులో అవకతవకులు జరిగాయని గ్రూప్ సభ్యులు మా దృష్టికి తీసుకురాగా రికార్డులు పరిశీలించగా డబ్బులు బ్యాంకులో జమ కానట్లుగా బ్యాంక్ స్టేట్మెంట్ లో తేలినట్లు ఏపీఎం శివకుమార్ తెలిపారు. దీనిపై మాజీ యానిమెటర్ జ్యోతి విచారణకు పిలవగా సహకరించకపోవడంతో దీంతో గ్రూప్ సభ్యులు కారంపూడి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# జగన్ హయాంలో ఇళ్ల స్థలాల కేటాయింపులపై విచారణ

**అమరావతి,ఫిబ్రవరి12:** గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కూటమి ప్రభుత్వం.. విచారణ తప్పదని హెచ్చరిస్తోన్న విషయం విదితమే.. అయితే, వైసీపీ హయాంలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్దిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్ల స్థలాలు, పట్టాలు పొందిన లబ్దిదారులపై పునర్విచారణ జరపాలని నిర్ణయం తీసుకుంది.. దీనికోసం ఈ నెల 10వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి.. ఇక, ఈ సమాచారాన్ని నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్ ను సిద్ధం చేసింది. ఈ పక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప÷-లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ పక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయరు, వీఆర్వో సభ్యులుగా ఉంటారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి.. ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలంటూ 26 జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు సీసీఎల్ఏ జయలక్ష్మి.. దీంతో, వైసీపీ.. తమ పార్టీ వారికి అక్రమంగా కట్టబెట్టిన వ్యవహారం బయటపడుతుందిన కూటమి నేతలు చెబుతున్నారు..

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# తిరుమల లడ్డూ కల్తీపై అబద్దాల ప్రచారం

**సిట్ అరెస్టలను కూడా తప్పుదోవ పట్టిస్తున్న బాబు మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శలు**

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి12:** టీటీడీ టెండర్లలో ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ నలుగురిని సిట్ అరెస్ట్ చేసిన ఘటనను శ్రీవారి లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ ఆరోపణలకు ముడిపెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి,వైఎస్సార్సీపీ నేత కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.తాడేపల్లిగూడెం లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించారంటూ ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబులో మాత్రం మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంలో నిర్దిష్టమైన ఆధారాలు లేకుండానే ఇష్టారాజ్యంగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్దికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల వైఫల్యాలను వైఎస్సార్సీపీ బయటపెడుతుందనే భయంతో చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు తల్లడిల్లేలా తప్పుడు ఆరోపణలు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసాయంటూ ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు సెప్టెంబర్ 18వ తేదీన ప్రకటించారు. తరువాత సెప్టెంబర్ 25న కేసు నమోదు చేశారు. 26వ తేదీన రాష్ట్రప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. తరువాత దీనిపై సుప్రీంకోర్ట్ లో వ్యాజ్యం దాఖలైన నేపథ్యంలో సీబీఐ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటయ్యింది.

## సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త 50 నోటు

**ముంబయి,ఫిబ్రవరి12:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో ఈ నోట్లు అందు బాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరు తో ప్రింట్ అయినవే సర్క్యులేషన్లో ఉన్నాయి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతే డాది డిసెంబర్లో గవర్నర్గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహాత్మ గాంధీ సిరీస్లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ బుధవారం తెలిపింది. ప్రస్తుతం చలామణీలో ఉన్న పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ పేర్కొనింది.

# త్రిశూల త్రిశూల్ త్రిశూల్

**ఎవరి నోట విన్న త్రిశూల్ మిరప పంట మాటా**




**కురవి మండలం (న్యూస్ 9 ప్రతినిధి ) ఫిబ్రవరి 12:** కురవి మండలం, తిరుమలాపురం గ్రామంలో జెమిని సీడ్స్ ఎండి జయవీర్ ఆదేశాల మేరకు రామ్ గోపాల్ (ఎన్ఎస్ఎం), డి.నాగరాజు (ఫీల్డ్ ఆఫీసర్) లు తిరుమలపురం గ్రామానికి చెందిన కల్లెపు గోవర్ధన్ అనే రైతు దగ్గరకు వెళ్లి త్రిశూల్ విత్తన మిర్చి తోటను పరిశీలించారు . జెమినీ సీడ్స్ వారి త్రిశూల్ అనే విత్తనాన్ని ఎంచుకొని తన మూడెకరాల మిర్చి తోట వేశారు. దానికి అనుగుణంగా పద్ధతి ప్రకారం గా మోదుగుల గూడెం పల్లవి ఫెర్టిలైజర్స్ యజమాని చింతమల్ల ప్రవీణ్ దగ్గర మిర్చి తోటకు అవసరమైన మందులు తీసుకొని మిర్చి తోటకు పిచికారి చేయటం తో చెట్టు పెరిగి, చెట్టు నిండా కాయలు పడుతూ, చెట్టుకు ఎలాంటి తాలు కాయ లేకుండా, ఉన్నందున ఎకరాకు 20 క్వింటాలు వచ్చే విధంగా ఏర్పరచుకున్నాడు. మిర్చి తోట రైతు కల్లెపు గోవర్ధన్ ను కంపెనీ వారి తరుపునుండి సాలువాతో సన్మానించి సత్కారం చేశారు. ఈ సందర్భంగా రైతు గోవర్ధన్ మాట్లాడుతూ.... జెమిని సీడ్స్ వారు త్రిశూల్ విత్తనాలను తీసుకొని తోటను సాధన చేయడం జరిగింది ఆ తర్వాత మెల్లమెల్లగా పెరిగి ఏపుగా పెరిగి చెట్టు నిండా కాయలు పండటం జరిగింది. మిర్చి తోట చూడడానికి వచ్చిన చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వచ్చి పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు అన్నారు. ఈ మిర్చి తోట మూడు కాపులుగా వస్తుందని రైతు కల్లెపు గోవర్ధన్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెమినీ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు , పల్లవి పెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ యజమాని చింతమల్ల ప్రవీణ్, రైతులు కల్లెపు సైదులు, కళ్లెపు రాములు, పెద్ద నారాయణ,బొమ్మగాని బుచ్చయ్య, కొత్త వెంకన్న,కొత్త శ్రీను, నారాయణ, రవి, వెంకన్న, మహేందర్, కిషన్ నాయక్, కోడి రాములు, అనబత్తుల ఉపేందర్, కొత్త మురళి, చింతమళ్ళ చంటి,తదితర రైతులు పాల్గొన్నారు.

# ఆందోళనకారులపై రాక్షసత్వం

**1400 మంది హత్యకు గురైనట్లు గుర్తింపు - బంగ్లాలో షేక్ హసీనా జమానాపై ఐరాసా నివేదిక**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** బంగ్లాదేశ్ అల్లర్లను అణివేసేందుకు ఆనాటి ప్రధాని షేక్ హసీనా క్రూరంగా వ్యవహరించిందని, ఆందోళనకారులను హత్యలు చేయించదని, అప్పటి ప్రభుత్వంపై ఐక్యరాజ్యసమితి సంచలన వ్యాఖ్యలు చేసింది. అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హత్య చేసిననట్లు, దాడులు జరిపినట్లు పేర్కొంది. అవి మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలని అభివర్ణించింది. ఐరాస స్పందనను అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. 2024లో జులై, ఆగస్టు నెలల్లో జరిగిన ఘటనలకు సంబంధించిన విచారణ ఆధారంగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నాయి. ఆ సమయంలో సుమారు 1400 మంది ఆందోళనకారులు చనిపోయినట్లు వెల్లడించాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రస్తుతం హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. బంగ్లాదేశ్కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రిబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు పలువురు మాజీ క్యాబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. అలాగే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటాం

## న్యూడెమోక్రసీ నేత ఆవునూరి మధు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 12.**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు,భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య లు పిలుపునిచ్చారు.పాల్వంచలో స భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్లో కార్మికులతో ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని, ఈ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని వారు అన్నారు.ఈ జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా ముగ్గురు మంత్రులు పక్క జిల్లాకు మళ్ళించడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు? గత టీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములు గుంజుకున్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పోడు భూములకు పట్టాలు ఇస్తామని సాగు చేసుకునే ప్రతి పోడు రైతుకు అండగా నిలబడతామని హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క రైతు కూడా పట్టాలు ఇవ్వలేదని వారన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగలేదని,రైతు భరోసా రాలేదని కౌలు రైతుల ఊసే లేదని వారన్నారు. కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ ను పర్మినెంట్ చేస్తామని, భవన నిర్మాణ కార్మికుల పెండింగులున్న నిధులను ఇస్తామని సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేపిస్తామని చెప్పి 14 నెలలు గడుస్తున్న ఒక్కసారి కూడా అసెంబ్లీలో వారి ప్రస్తావన తీసుకురాలేదని వారి సందర్భంగా గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం కింద 2500 గ్యాసు 500 వ్యవసాయ కూలీలకు 12,000, వరి ధాన్యానికి 5000 బోనస్, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు,అర్హులైన వారికి రేషన్ కార్డులు,విద్యార్థులకు రియంబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ వృద్ధుల వితంతువుల పెన్షన్ల పెంపు చేస్తానని అనేక మైన 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని వారు అన్నారు.ప్రజాస్వామిక హక్కుగా ఏడో గ్యారంటీ కింద ఇచ్చిన హామీని మరచిపోయి బూటకపు ఎన్కౌంటర్లు ప్రశ్నించే వారిపై ఉపా కేసులు అక్రమ అరెస్టులు చేపిస్తున్నారని ఇది గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఒక్కసారి తన పరిస్థితి గుర్తు చేసుకొని మెలగాలని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఈ 420 హామీలకై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీపిలుపునిచ్చిందని ఈ కార్యక్రమానికి సంఘీభావంగా ప్రజలు కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు సోమ వినోద, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు వై శ్రీనివాస్,రాజేష్,మల్లేష్,సంపత్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ బరిలో రాష్ట్ర అధ్యక్షులు పాయం



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 12.**
చర్ల మండల కేంద్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేమ్ వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ బరిలో ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు గ డుస్తునా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసుల జీవన విధాన శైలి అభివృద్ధి ఏమాత్రం మెరుగుపడలేదని ఆదివాసీలు ఓట్లు వేసి చట్టసభల్లోకి ప్రజాప్రతినిధులను పంపిస్తునా ఆదివాసీలకు ఈ 76 ఏళ్ల కాలంలో ఒరిగింది ఏమీ లేదని ఇంకా ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలలో రోడ్డు మంచినీరు కరెంటు ఇంకా అనేక మౌలిక సమస్యలు కొట్టుమిట్టాడుతునే ఉన్నాయని అన్నారు ఏజెన్సీలో ఇంకా పోడు భూముల సమస్యలు పరిష్కారం కావడం లేదని పెండింగ్ లో అనేక భూమి సమస్యలు ఉన్నాయని అందువలన స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ బీరబోయిన శేఖర్ తోలం రామకృష్ణ కారం రాజశేఖర్ శరెం సాయి కిరణ్ పాల్గొన్నారు

# స్వామి శరణం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ వారి నిర్వహిస్తున్నటువంటి అన్నదాన కార్యక్రమంలో

**శబరిమలైలో కుంభం పూజ సందర్భంగా ఆరు రోజులు అన్నదాన సేవలందించడానికి వెళ్లిన మణుగూరు నివాసి సైదా బాబు నాయుడు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 12.**
శబరిమలై మాసా పూజ సందర్భంగా ఫిబ్రవరి నెల కుంభం పూజ అని అంటారు ఫిబ్రవరి 12-02-2025 నుండి 17-02-2025 వరకు శబరిమల ఆలయం తెరవబడుతుంది ఈ ఆరు రోజులు పాటు మా నారాయణ తోడు ఏబీఏపీ అన్నదాన మందిరంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది కావున దూర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప స్వామి భక్తులు మా ఏబీఏపీ అన్నదాన మందిరానికి విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకి పాత్రలు కావాల్సిందిగా కోరుచున్నాము ఈ అన్నదాన కార్యక్రమంలో నేను కూడా ఆరు రోజులు సేవలందించడానికి వచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నాను జై సైదా బాబు నాయుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈసీ నెంబర్ మరియు నారాయణ తోడు అన్నదానం క్యాంప్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప

# ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోరా ?

**ప్రభుత్వ స్థలమని తేల్చిన అధికారులు మరి చర్యలు ఎందుకు తీసుకోరు ?ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై అధికారులు చర్యలు తీసుకునేది ఎప్పుడు ?పలు దినపత్రికల్లో ప్రచురిస్తున్నప్పటికీ అక్రమ కట్టడాన్ని ఆపలేక పోయిన అధికారులు ప్రభుత్వ స్థలంలోనే కట్టడం అని తేల్చినాక ఫుట్ పాత్ ఆక్రమిస్తూ రోడ్డు దాకా నిర్మాణంప్రశాంత్ నగర్ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడం కూల్చేదెప్పుడు ?**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 12.**
కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీ నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలంలో కట్టడం మొదలుపెట్టారు. ఆనాడే రెవిన్యూ సిబ్బంది స్పందించి ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టడం జరిగింది. దాన్ని ధిక్కరిస్తూ అక్రమ నిర్మాణదారులు భవనాన్ని నిర్మించారు. నిర్మించారు కానీ దాని ప్రారంభోత్సవం చేయలేకపోయారు ఎందుకంటే అది ప్రభుత్వ స్థలంలో కట్టారు కాబట్టి దానికే ఎటువంటి అనుమతులు లేవు. ఆనాటి సెక్రటరీ వారికి ఎటువంటి ఎన్ఓసి కూడా ఇవ్వలేదు దీనితో నిర్మాణం మూడు సంవత్సరాలుగా ఖాళీగానే ఉండడం జరిగింది. ఏమి జరిగిందో ఏమో కానీ గత ఆరు నెలల క్రితం హోటల్ పెట్టుకోవడం అనుమతులు లేకుండానే పెట్టడం జరిగింది. మరి ప్రభుత్వ స్థలమే అని తెలిసి దాని నిర్మాణదారులు నేషనల్ హైవే రోడ్డు వరకు నిర్మాణాన్ని మరలా చేపట్టడం జరిగింది. నేషనల్ హైవే రోడ్డు పక్కనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ స్థలం అని తెలిసిన తర్వాత కూడా ప్రభుత్వ అధికారులు ఎందుకు దానిని స్వాధీనపరచుకోలేకపోతున్నారు తెలియాల్సి ఉంది. ప్రభుత్వ స్థలమే అని కలెక్టర్ కి సమర్పించారు మరి కలెక్టర్ దగ్గర నుంచి ఏమైనా ఆదేశాలు రావాలా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనాపటికి ప్రభుత్వ స్థలంలో నిర్మాణమై తెలిసిన తర్వాత ఉపేక్షించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజల ఆడుకుంటున్నారు. ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటారా అని ప్రశాంత్ నగర్ గ్రామ ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటే ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలు అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

# ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. మరిన్ని పుష్పక్ సర్వీసులను నడపనున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని బస్సులు సర్వీసులందిస్తుండగా.. మరో 6 సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీదుగా రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. మొత్తం ఆ బస్సులు 24 ట్రిప్పులు నడుపుతున్నట్లు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రాణిగంజ్, సెక్రటేరియట్, రవీంద్రభారతి, హజ్‌హౌజ్, నాంపల్లి, గాంధీభవన్, ఎంజే మార్కెట్, అఫ్జల్‌గంజ్, బహదూర్‌పుర, ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగిస్తాయని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి మద్యాహ్నం 12.55 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.55 గంటలకు చివరి బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి మద్యాహ్నం 12.50 గంటలకు మొదటి బస్సు, రాత్రి 11.50 గంటలకు చివరి బస్సు బయల్దేరుతుందని అన్నారు. ప్రయాణికులు ఈ విషయాలను గమనించాలన్నారు. కాగా, పుష్పక్ బస్సుల నడుపుతుండటంతో ప్రయాణికులకు టెన్షన్ తీరనుంది. ప్రస్తుతం పలువురు ఎక్కువ డబ్బులు చెల్లించి క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్తుండగా.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి. అధికారుల తనిఖీలతో నిలిచిన బస్సులుఇక హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలకు భయపడి ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలిపురంలోనే నిలిపివేశారు. రవాణాశాఖ అధికారుల తనిఖీలు పూర్తయ్యే వరకు బస్సులను సిటీలోకి తీసుకెళ్లబోమని డ్రైవర్లు ప్రయాణికులకు తెగేసి చెప్పారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ట్రావెల్స్ కాల్ సెంటర్లకి కాల్ చేసి మాట్లాడితే వారు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైనా పత్రాలు లేకుండా రోడ్లపై బస్సులు ఎలా నడుపుతున్నారని డ్రైవర్లను నిలదీశారు. బస్సుల్లో వృద్ధులు, చంటి పిల్లలు ఉన్నారని.. తాము వెళ్లాల్సిన చోటుకు తీసుకెళ్లకుండా ఇక్కడే గంటలకొద్ది నిలిపేయటం ఏంటని మండిపడ్డారు. డ్రైవర్, కాల్ సెంటర్ల నుంచి సరైన స్పందన రాకపోవటంతో కొందరు క్యాబ్‌లు బుక్ చేసుకొని వెళ్లిపోయారు.

# 1/70 చట్టాన్ని సంరక్షించేది కూటమి ప్రభుత్వమే

**గిరిజనులకు తెలుగుదేశం పార్టీ.కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది1/70 చట్టం పై సవరణ ఉండదు 1/70 చట్టం పై మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి గళం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ శ్రీమతి వంతెల రాజేశ్వరి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 12.**
పాత్రికేయులతో మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమం లా కనిపిస్తుందని ఎందుకంటే లేని విషయాన్ని దుష్ప్రచారం చేస్తూ మన్యంబందంటూ గిరిజనులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఇటువంటి తీరుని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కేవలం కూటమి ప్రభుత్వం ముఖ్యంగా తెలుగు దేశం ప్రభుత్వం స్థాపించిన నందమూరి తారక రామారావు హయాం నుండి నారా చంద్రబాబు నాయుడు గారి వరకు గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం వలనేనని ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టి మరీ చెప్పవచ్చని ఆమె అన్నారు. కానీ ఇప్పుడు వైసీపీ పార్టీ చీపుగా 1/70 చట్టం గురించి మాట్లాడుతున్నారు గాని తెలుగు దేశం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఎప్పుడు 1/70 చట్టానికి సపోర్టు చేస్తునే ఉంటుందని అన్నారు. ఎందుకంటే ఈ చట్టానికి అనుకూలంగా జీవో నెంబర్ 3ని కూడా ప్రత్యున్నయంగా ఉద్యోగాలు వచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నారని ఆమె అన్నారు. గిరిజన ప్రాంత యువతకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3 ను సుప్రీంకోర్టు కొట్టి వేస్తే రివ్యూ పిటిషన్ వేయాల్సిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని షెడ్యూల్ ప్రాంతంలో 100% ఉద్యోగాలు ఆదివాసీలకు దక్కడం జగన్ ప్రభుత్వానికి ఇష్టం లేదని గిరిజన ప్రాంత యువత ముక్తకంఠంగా కోరిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని యువగలం పాదయాత్ర సమయంలో నారా లోకేష్ గారి దృష్టికి జీవో నెంబర్ 3 అంశం తీసుకురాగానే న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని జీవో నెంబర్ 3,1/70 చట్టాలను ఎంతో పగడ్బందీగా గిరిజన లందరికీ అందే విధంగా సంరక్షించేటువంటి బాధ్యత తెలుగుదేశ ప్రభుత్వానిదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్నచోటే పోటీ చేస్తాం

**మిగిలిన చోట్ల కాంగ్రెస్‌తో పనిచేస్తాం : కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని.. మిగతా చోట్ల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలుపుకుపోతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ముందుకు వెళ్తామన్నారు. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామని తెలిపిన కూనంనేని.. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో అత్యంత దారుణంగా చంపేస్తున్నారని.. దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అనంతగిరి అడవిలో చిరుత పులి – ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వికారాబాద్ జిల్లా డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్






**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 12 :** అనంతగిరి అడవుల్లో చిరుతపులి సంతరిస్తూ సంచరిస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సూచించారు అడవిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లకూడదని పేర్కొన్నారు.అనంతగిరికి వెళ్లే రోడ్డులో అధికారులు బ్యానర్లను ఏర్పాటు చేశారు. చిరుత పులి ఒక్క జాగాలోనే ఉండదు అది తిరుగుతూ ఉంటది ఎవరికైనా కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గతంలో కూడా వికారాబాద్ అనంతగిరి మరియు పరిగి కులక్చర్ల యలాల్ మండలాలలో కూడా చిరుత పులి సంచరించింది.

# రవాణాలో అవస్థలు లేకుండా చేయడమే లక్ష్యం

## -ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి జనవరి 12:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో షెడ్యూల్ తెగల తండాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊడుగుల కుంట తాండ నుంచి మంగనూర్ వరకు షెడ్యూల్ తెగల ఎస్ఎఫ్ నిధులు రూ.3.73 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతి ఆవాసా నికి బీటీ రోడ్డు వేసి రవాణా అవస్థలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజక వర్గ పరిధిలోని ప్రతి ఆవాసానికి బీటీ రోడ్డు, అంతర్గతంగా సీసీ రోడ్లు వేయడంతో పాటు మౌళిక వసతుల కల్పన చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాటు పడుతున్నామని అన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోని ప్రజలకు అవసరమైన ప్రతి పనిని చేసేందుకు ప్రణాళిక రూపొందించుకొని ముందుకు పోతున్నామని అన్నారు. స్వంత జిల్లా నాగర్ కర్నూల్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు సీఎం రేవంత్ రెడ్డి కేటాయిస్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించి ముఖ్యమంత్రికి బహుమతి ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, తిరుపతయ్య, కాట్రావత్ చందులాల్, పాండు నాయక్, హరీశ్వర్ రెడ్డి, చంద్రగౌడ్, మాన్యనాయక్, రాంచందర్, మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, లపీరు, నగేష్, కత్తె ఈశ్వర్, వాల్యనాయక్, గోవింద్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పూల్యానాయక్, కృష్ణానాయక్, వెంకటస్వామి, సైదులు, లక్ష్మయ్య గౌడ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# మార్కండేయ లిస్ట్ కాలువ పనులు ప్రారంభం



**బిజినపల్లి జనవరి 12:** కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన మార్కండేయ లిఫ్ట్ కాలువల పనులకు బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, హరీష్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మండలంలోని గంగారం, శాయిన్ పల్లి, వసురాంతాండ, కీమ్యాతాండల శివారులోని మార్కండేయ లిస్ట్ కాలువల ద్వారా ఎర్రకుంట, ఊరచెర వులను నింపేందుకు కాలువ పనులు మొదలు చేయిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు పనులు ప్రారంభించినట్లు. కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతోనే ఎమ్మెల్యే అహర్నిషలు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట స్వామి. ప్రేమ్ లాల్ నాయక్, శివ, రాము, సైదులు, జంత్రునాయక్ తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రిసిటీ 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ



**బిజినపల్లి జనవరి 12:** బిజినపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యుత్ కార్యాలయం ముందు తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (%ఙజుజు%) 1104 స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బిజినపల్లి సెక్షన్ ఆఫీస్ ముందు యూనియన్ నాయకులు కార్మికులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి రాకేష్ రెడ్డి, సబ్ ఇంజనీర్ శ్రీకాంత్, యూనియన్ నాయకులు మంగి విల్సన్, కొంకలి లోకేష్, బిసం శ్రీనివాసులు, నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో సాలిడార్ తెలంగాణ బధిర విద్యార్థులకు అన్నదానం




**కొండమల్లేపల్లి.** యాదాద్రి ఇన్ఫ్ర ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సమీపంలో జోగ్య తండా వద్ద వున్న సాలిడర్ బదిరుల పాఠశాలలో యాదాద్రి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీం అధ్య క్షులు జక్కా విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో బుధవా రం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న 80 మంది విద్యార్థు లకు రెండు పూటలా భోజన వసతి కల్పించారు.అ నంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మిరాకిల్స్ టీం ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి మా కంపెనీ తరపున ప్రతినెల రెండు విడత లు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.విద్యార్థులకు అవసరమయ్యే నోట్ పు స్తకాలు,దుప్పట్లు,యూనిఫాంలు కూడా అందజేస్తా మన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం మా కంపెనీకి ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కా ర్యక్రమంలో యాదాద్రి ఇన్ఫ్రా సభ్యులు రేణుక, స త్యనారాయణ,లక్ష్మయ్య, శ్రీనివాస్,నరసింహ, పాఠ శాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివయ్యకు అన్నాభిషేకం

**బిజినపల్లి జనవరి 12:** బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి (పాత శివాలయం) దేవస్థానంలో గురుస్వాములు లక్ష్మీనారాయణ, యాదగిరి ఆధ్వర్యంలో పాత శివాలయంలో శివ పూజ అన్నాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివలింగానికి అభిషేకాలు చేస్తూ పూజలు, భజనలు చేస్తూ కార్యక్రమన్ని నిర్వహించారు. శివస్వాములు శివ పాటలతో భజనలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. పూజా కార్యక్రమంలో శివ గురు స్వాములు, కొంకలి లోకేష్, గోవర్ధన్, అయ్యన్న, శివ స్వాములు , అంజి, ఓం ప్రకాష్, రాములు, శివ స్వాములు, భక్తులు తదితర స్వాములు పాల్గొన్నారు.

# చిలుకూరి బాలాజీ అర్చకుడు రంగరాజన్ దాడిని నిరసిస్తున్న అర్చకులు సంఘీభావం తెలిపారు



**ఆత్మకూరు మండలం ఫిబ్రవరి 12** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం జరిగినటు వంటి చిలుకూరి బాలాజీ అర్చకుడు శ్రీ రంగరాజన్ దాడిని నిరసిస్తూ నేడు చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్ ని ప్రత్యేకంగా చిలుకూరిలోని వారి నివాసం నందు కలిసి వారికి రాష్ట్ర ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ సారిద్యంలో అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున కలిసి వారికి సంఘీభావం తెలపడం జరిగింద జై జై అర్చక కొంతమందికి మాత్రమే అనుమతించడంతో రాష్ట్ర నాయకత్వం తరఫున వారి నివాసంలో కొద్ది మందికి అనుమతించడం జరిగిందివనపర్తి జిల్లా నుండి జిల్లా అధ్యక్షుడు అయినటువంటి లక్ష్మీకాంతాచార్యులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ జోషి సలహాదారులు శ్రీహరి ఆచార్యులు జూరాల రవి మాతోపాటు రాష్ట్రవ్యాప్త దీప అర్చకులు వారికి వారిని కలిసి సంఘీభావం తెలవడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**పూడూరు మండల్ ఫిబ్రవరి 12** పూడూరు మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే లిడాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డిలి సహకారం %ఖుం౦% పూడూరు మండల్ సోమన్గుర్తి గ్రామానికి చెందిన సిహెచ్ కృష్ణ అనారోగ్యంగా ఉన్నాడని తెలవగానే ఆయన కు మంచి వైద్యం అందించాలని సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లి2 లక్షల రూపాయల ఎల్ఓసి కాపీనిలి సిహెచ్ కృష్ణ తల్లి సిహెచ్ లక్ష్మమ్మ కి లిఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యు భాస్కర్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్రహం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అలీ ఎండి కద్దు ఇలియాస్ ప్రేమ్ కుమార్ గార్లు ఇవ్వడం జరిగింది

# చిన్ననాటి మిత్రునికి అండగా నిలిచిన బాల్య మిత్రులు



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 12 పరిగి :** దోమ మండలం బడేంపల్లి గ్రామానికి చెందిన మొగులోజి అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైన కారణంగా తన కుడికాలు తీసివేయడం జరిగింది. తనతో పాటు చదువుకున్న తన మిత్రులు ఇట్టి విషయం తెలుసుకొని వారికి తోచినంత వారు కొంత డబ్బు కూడా పెట్టి మౌలోజీ ప్రస్తుతం నివాసం ఉంటున్న హైదరాబాద్ నగరంలోని మియాపూర్ కు వెళ్లి అతన్ని పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అతనికి తన కుటుంబానికి మనోధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిరంపల్లి రాజు, మాలే కృష్ణయ్య గౌడ్ శ్రీను సత్యం మల్లేశం గోపాల్ రెడ్డి ఆనంద్ రాములు సుధాకర్ మొగులయ్య,లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం చేరాలంటే ఇష్టపడి చదవాలి

## మాజీ సర్పంచి అవంతి శంకర్



**బిజినపల్లి జనవరి 12 :** ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ సర్పంచ్ అవంతి శంకర్ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. మండలంలోని సాయినిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పెద్దబూదుల సతీష్ సాగర్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత, యుపిఎస్ పాఠశాలలకు, తాండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ 360 బ్యాగులను బుధవారం మాజీ సర్పంచ్ అవంతి శంకర్ పంపిణీ చేసి మాట్లాడారు. సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దబూల సతీష్ గారికి మా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం మాకు ఎంతో సంతోషమని వారికి మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, మాట్లాడుతూ అందరితో డబ్బులు ఉంటాయి కానీ దానం చేసే గుణం కూడా ఉండాలని అన్నారు. మీరు కూడా చదువుకొని ఉన్నత స్థాయిలో వచ్చిన తర్వాత మళ్లీ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని తద్వారా సమాజంలో మార్పులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ యువకులు %జ% శివ, రాము, బి కురుమయ్య, లక్ష్మీనారాయణ, బి సూరి, శంకర్, రాగ నిరంజన్, రాముడు, నాగరాజు, రాము, యాది, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు – మన బడి బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ఎదురుచూపులు

- రెండేళ్లుగా పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం
- జిల్లా వ్యాప్తంగా మంజూరు చేయవలసిన బిల్లులు
- కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే మంజూరు చేస్తారా
- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించుకుంటే నిరసనలు చేపడతాం
- మీడియా సమావేశంలో బాధిత కాంట్రాక్టర్లు చైర్మన్లు



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 12 పరిగి :** ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ గ్రామాలలోని పాఠశాలలో వివిధ రకాలైన పనులు పూర్తి చేసి రెండు సంవత్సరలు గడుస్తున్న పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఆవేదనకు గురైన కాంట్రాక్టర్లు పాఠశాలలా చైర్మన్ లు మంగళవారము కృపచెర్ల మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ ఎదుట మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమని ప్రారంభించారు.దీనిలో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 371 పాఠశాలను ఎంపిక చేసి మరమ్మతులు చేసి కార్పొరేట్ పాఠశాలలగా తీర్చిదిద్దాలని ఈ పనులు మొత్తం వివిధ పాఠశాలలా చైర్మన్ల కు అప్పగించారు.వాటిలో కొన్ని పాఠశాలలో పనులు పూర్తయినప్పటికీ మరికొన్ని పాఠశాలల్లో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడుతలో ఎంపికైన పాఠశాలల్లో త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ఒత్తిడి తేవడంతో లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి పాఠశాలల్లో ప్రధాన సమస్యలు,తాగునీరు,ఫర్నిచర్, మరుగుదొడ్లు, విద్యుత్తు,గ్రీన్ చాక్‌బోర్డులు,పెయింటింగ్, ప్రహరీలు,కిచెన్ షెడ్‌ల నిర్మాణం,శిథిలమైన తరగతి గదుల స్థానంలో కొత్తవి ఏర్పాటుచేసి,డిజిటల్ విద్యకు అవసరమైన తదితర వసతులను అందుబాటులోకి తీసుకొచ్చారు,ఇట్టి పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాల గడుస్తున్నా.. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు బిల్లులు చెల్లించని అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన సొంత నియోజకవర్గం కొడంగల్ కి పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఇతర జిల్లాలకు నియోజకవర్గాలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం ఏంటని మండిపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని యడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చెప్పాడుతమంటూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలా చైర్మన్లు కాంట్రాక్టర్లు,ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.

# కులగణన సర్వే తప్పని ఒప్పుకున్నట్లే

## మరోమారు సర్వేకు ఆదేశాలపై కెటిఆర్ వ్యాఖ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి12:** కులగణన సర్వే తప్పుల తడక అని తేలిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మరోమారు సర్వేలో అయినా ఖచ్చితంగా నిర్వహించాలని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్కలతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనో వేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని కేటీఆర్ అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

## ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రకులాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందని, ఇప్పుడు ఏ సీలింగ్ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని, లేదంటే యుద్ధం తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా పార్టీ పరంగా టికెట్లు ఇస్తామని సీఎం రేవంత్ ప్రకటించడం బీసీలను మోసం చేయడమేనని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని ప్రకటించారని, ఇప్పుడు తప్పించుకోవడానికి కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రిజర్వేషన్లు పెంచకుండా కులాల వారీగా జనాభా లెక్కలు తప్పుగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని సీఎంపై కృష్ణయ్య ఆరోపణలు చేశారు.

## కలసి వస్తే కాంగ్రెస్ తో లేకుంటే ఒంటరిగానే



**హైదరాబాద్ :** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. తమకు మిత్రపక్షమైన కాంగ్రెస్ తమతో కలసి వస్తే ఉమ్మడిగా పోటీ చేస్తామని, లేకుంటే బలంగా ఉన్న చోట అభ్యర్థులను బరిలోకి దింపుతామని చెప్పారు. హైదరాబాద్ లో ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులను కలుపుకోవడంలో వైఫల్యం చెందిందన్నారు. సమన్వయం చేసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీల కలయికతోనే గెలిచిందని కాంగ్రెస్ పార్టీ మర్చిపోతున్నదని అసహనం వ్యక్తం చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో రేవంత్ పాలనపై ప్రజలే తీర్పు ఇస్తారని అన్నారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నామని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన చేయడాన్ని తాను స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎన్ కౌంటర్ పేరు తో హత్యలుమావోయిస్టులను ఎన్ కౌంటర్ పేరుతో చంపేస్తున్నారని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు. కాగా, మావోయిస్టులను అంతం చేసే ందుకు మార్చి నెలలో ముహూర్తం పెట్టారు. ముహూర్తాలు ఎవరు పెడతారు.. ఎందుకు పెడ తారు ? రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా మావోయిస్టులను మట్టుపెట్టడానికి ముహూర్తాలు పెట్టడం ఏమిటి ? మావోయిస్టులు సంఘ విద్రోహ కార్యక్రమాలు చేస్తున్నారు. సంఘ విద్రో హు లేమో అసెంబ్లీలో, పార్లమెంట్లో ఉంటారు. ప్రజలకోసం పనిచేసే మావోయిస్టులను చం పే స్తా రా?. అమిత్ షా హత్యలు చేస్తున్నట్టే.. అతనిపై విచారణ చెయ్యాలి' అని కూనంనేని పేర్కొన్నారు.

## బయోమాస్ ప్లాంట్ రైతులకు ఎంతో ప్రయోజనకరం మంత్రి తుమ్మల



**తల్లాడ, ఫిబ్రవరి 12 :** ఖమ్మం జిల్లా మండల కేంద్రమైన తల్లాడలోని కొత్తగూడెం రోడ్ లో గల బయోమాస్ ప్లాంట్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో బయోమాస్ ప్లాంట్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, రైతులు ఆదరించి సహకరించి మేలు పొందాలని ఆ యన అన్నారు.బయోమాస్ ప్లాంట్ వలన రైతులు పంటలు దిగుబడి అయిన తర్వాత పత్తి కట్టే, మిరప కట్టే, మొక్కజొన్న చెత్తను రైతులు కాలబెట్టకుండా బయోప్లాంట్ ద్వారా కాలుష్య నివా రణ చేసేందుకు ఈ ప్లాంట్ ఎంత ఉపయోగపడుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో గుడి వాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ పూ జా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## ఆయనకు ఆ హక్కు లేదు : మంత్రి సీతక్క



**హైదరాబాద్ :** సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆమె మీడియాతో మాట్లా డుతూ.. కుల గణనపై బీఆర్ఎస్ నాయకులు పదే పదే విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. 50 రోజుల పాటు సమగ్ర సర్వే కొనసాగినా.. కేటీఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనలేదని, పైగా ప్రభుత్వాన్ని నిందించడం ఏంటని ప్రశ్నించారు.అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే అధికారుల నిరంతర పర్యవేక్షణలో జరిగిందని అన్నారు. బీసీ డెడికేటెడ్ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై సీఎం రేవంత్ రెడ్డితో రిజర్వేషన్లపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. మరో నాలుగు రోజుల్లో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రకటన వస్తుందని తెలిపారు. కులగణన రిపోర్ట్ పై బీసీల్లో కొంత అసంతృప్తి ఉందని ప్రశ్నించగా.. మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు.బీసీల్లో ఎక్కడా అసంతృప్తి లేదని.. కావాలనే కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో లేనిపోని అనుమానాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కులగణనపై బీసీలకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా.. ప్రభుత్వం దృష్టి తీసుకురావొచ్చని మంత్రి సీతక్క కామెంట్ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలపై నేడు సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో రిజర్వేషన్లు, ఎన్నికల ఏర్పాట్లపై చర్చించనున్నారు. సమావేశంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.

## బెజవాడలో భారీ అగ్ని ప్రమాదం



**విజయవాడ :** విజయవాడలో ఇవాళ మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సితార సెంటర్ లోని కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ లో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. లోపల గ్యాస్? సిలిండర్? పేలడంతో ఈ ప్రమాదం జరిగింది.
మాచారం తెలుసుకున్న భవానీపురం పోలీసులు హుటాహుటిన ఎగ్జిబిషన్ ప్రాంతానికి చేరుకొని ఫైర్ సిబ్బందితో కలసి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మూడు అగ్నిమాపక వాహనాలు అక్కడికి చేరుకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జీహెచ్ఎంసీలో కొత్త రాజకీయం.. బీఆర్ఎస్ ప్లాన్ ఇదే..



**హైదరాబాద్:** జీహెచ్ఎంసీ రాజకీయాలు రసవత్తరంగా నడుస్తున్నాయి. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డిలపై అవిశ్వాస కత్తి వేలాడుతోంది. ఈ సమయంలో బీఆర్ఎస్ ఎలాంటి ప్లాన్ చేస్తుందనేది ఇప్పుడు అందరిలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైనా మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ రాజకీయాలపై షాకింగ్ కామెంట్స్ చేశారు.మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై నిర్ణయం ఉంటుందని చెప్పారు. నెంబర్ గేమ్‌ను బట్టి మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం ఉంటుందని తెలిపారు. బీసీ మూవ్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన కులగణన సర్వేలో చాలా తప్పులు ఉన్నాయని తెలిపారు.కేసీఆర్ చేసిన సర్వేలో బీసీలు 51శాతం మంది ఉన్నారన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 90శాతం మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా పిల్లలున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60లక్షల మందికి లెక్కలు లేవన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అసెంబ్లీలో చట్టం చేసి 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తే బీసీలు ఒప్పుకోరని చెప్పుకొచ్చారు. పునర్విభజన జరిగితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు తెలంగాణకు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాక రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు పెంచకపోతే యుద్ధమే..



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం, తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రకులాలలో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందని, ఇప్పుడు ఏ సీలింగ్ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు పెంచేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని, లేదంటే యుద్ధం తప్పదని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్లను పెంచకుండా పార్టీ పరంగా టికెట్లు ఇస్తామని సీఎం రేవంత్ ప్రకటించడం బీసీలను మోసం చేయడమేనని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని ప్రకటించారని, ఇప్పుడు తప్పించుకోవడానికి కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రిజర్వేషన్లు పెంచకుండా కులాల వారీగా జనాభా లెక్కలు తప్పుగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని సీఎంపై కృష్ణయ్య ఆరోపణలు చేశారు.

# హైదరాబాద్‌లో హై టెన్షన్..

## అసలు కారణమిదే



**హైదరాబాద్:** టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు (బుధవారం) తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది. అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు.ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు. పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు.నిందితులను పట్టుకుని శిక్షిస్తాం: హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ ఏమన్నారంటే..ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతవరకు సమన్వయం పాటించాలని ప్రజలను కోరారు.

## చెరువుల ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం..




**హైదరాబాద్:** చెరువుల ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. కొంపల్లి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ సరిహద్దుల్లోని తుమ్మారు చెరువులో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల్లో కొందరు తమ భూమి ఉందని మట్టితో చెరువును పూడ్చారు. అలా పూడ్చిన స్థలంలో కొన్ని షెడ్లు నిర్మించి, వాటిని కిరాయికి కూడా ఇచ్చారు. దీనిపై మేడ్చల్, దుండిగల్, గండిమైసమ్మ, రెవెన్యూ, నీటిపా రుదల శాఖ అధికారులు సర్వే నిర్వహించిన నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు.దీనికితోడు స్థానికంగా ఉన్న కొంతమంది చెరువులో మట్టిని నింపుతున్నారని హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం చెరువులో మట్టి నింపుతున్న టిప్పర్‌ను ఆర్‌డీఎఫ్, నీటిపారుదల, హైడ్రా అధికారులు పట్టుకొని పేట్‌బషీరాబద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు మట్టిని నింపుతున్న టిప్పర్ యజమానిపై కేసు నమోదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా అధికారులు తుమ్మారు చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన రేకుల షెడ్లు, ప్రహారీని పోలీసుల సహాయంతో నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.తుమ్మారు చెరువు 44 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, సగం మేర కబ్జాకు గురైంది. దుండిగల్, గండిమైసమ్మ మండల పరిధిలోని దూలపల్లి గ్రామ ప్రభుత్వ సర్వే నంబరు 1, 2లో ఉంది. మరికొంత మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 388, 523, 524, 534, 535, 536, 537ల్లో అదేవిధంగా కాజాగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 29లో విస్తరించి ఉంది.ఈ చెరువులో వెలసిన అక్రమ షెడ్లను కూల్చివేసిన హైడ్రా, ఇరిగేషన్ అధికారులు ఇకముందు కూడా కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు చేపడతారా? లేక కూల్చివేతలతోనే సరిపెడతారా? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో కబ్జాకు గురవుతున్న తుమ్మారు చెరువును కాపాడి, కోరుతున్నారు.

## సిటీలోకి వచ్చేది లేదు..

### ప్యాసింజర్లకు ప్రైవేట్ ట్రావెల్స్ షాక్

**హైదరాబాద్:** నగరంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఆర్టీయే అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో వనస్థలిపురం వద్ద బస్సులను ప్రైవేట్ ట్రావెల్స్ నిలిపివేశారు. ఆర్టీఏ దాడులు పూర్తి అయ్యే వరకు నగరంలోకి బస్సులు తీసుకువెళ్లేది లేదని డ్రైవర్లు చెబుతున్నారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ కాల్ సెంటర్లకు ఫోన్ చేస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారంటూ ప్రయాణీకులు వాపోయారు. గత 20 రోజుల నుంచి ఫిట్‌నెస్ లేకుండా, నిబంధనలు పాటించకుండా, తెలంగాణ ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీయే అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దీంతో విషయం తెలుసుకున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు దాడులకు భయపడి వనస్థలిపురం వద్దే బస్సులను నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు దాదాపు 4, 5 గంటలు ఇబ్బందులు పడ్డారు.ఆర్టీవో అధికారులు సోదాలు పూర్తి అయ్యే వరకు సిటీలోకి బస్సును తీసుకువెళ్లమని ఆరంజ్ ట్రావెల్స్‌కు చెందిన డ్రైవర్ బస్సును వనస్థలిపురం వద్ద నిలిపివేశాడు. దీంతో ప్రయాణీకులు ఆరెంజ్ ట్రావెల్స్‌కు సంబంధించిన కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అంటే ఆ బస్సులు ఫిట్‌నెస్ లేకపోవడం, సరైన పత్రాలు లేకుండా బస్సు నడుపుతున్నారు. ప్రయాణీ కులను ఇబ్బందులకు గురిచేయడంతో వా రు ఆందోళనకు దిగారు. ఆర్టీవో దాడులకు భయపడి కొన్ని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు వనస్థలిపురం వద్ద నిలిపివేశారు. అలాగే నిన్న, మొన్న రాజేంద్రనగర్, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రైవేట్ ట్రావెల్స్ 10 బస్సులకు పైగా ఆర్టీయే అధికారులు సీజ్ చేశారు.కాగా నిబంధనలు పాటించకుండా ప్రయాణికుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులపై ఒక్కసారిగా ఆర్టీఏ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి, సీజ్ చేసిన ఘటన రాజేంద్రనగర్ లోని బెంగళూరు, హైదరాబాద్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ కమిషనర్ సదానందం ఆదేశాల మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఆరంగార్ చౌరస్తా వద్ద నిఖీలు చేశారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బర్డ్ ఫ్లూ ఆందోళన.. తెలంగాణా ప్రభుత్వ కీలక నిర్ణయం

**అమరావతి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుందటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది.ఏపీ నుండి వచ్చే కోళ్ళ వాహనాలు వెనక్కుఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు.



తెలంగాణాలో బర్డ్ ఫ్లూ.. తాజా పరిస్థితి ఇదేదాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడించారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు.చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదేతెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడించారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.

చికెన్ తింటే అలాగే తినాలికోళ్ల ఫారాల చుట్టూ బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని, కోళ్ల నుంచి మనుషులకు ఈ వైరస్తోకే అవకాశం చాలా తక్కువ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.. బాగా చికెన్ ఉడికించి తినడం వల్ల వైరస్ బతికే ఛాన్స్ ఉంటదని ఎట్లాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. వైరస్ వ్యాప్తి చెందకుండా తెలంగాణ సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

# పవిత్ర తిరుపతిలో ముంతాజ్ హెూటల్స్ వారాహి డిక్లరేషన్ అంటే ఏడుకొండలను గుండు కొట్టడమా?




**తిరుపతి :** ఆధ్యాత్మిక నగరిగా, టెంపుల్ టౌన్‌గా విరాజిల్లుతున్న తిరుపతిలో ముంతాజ్ హెూటల్స్ నిర్మాణం వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందువులను తీవ్ర ఆందోళనలకు గురి చేస్తూ వస్తోంది. కలియుగ వైకుంఠంలా అలరారుతున్న తిరుమలకు వెళ్లే మార్గంలో అలిపిరి సమీపంలో సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫైవ్ స్టార్ హెూటల్ నిర్మాణం మరోసారి తెర మీదికి రావడమే దీనికి ప్రధాన కారణం.మూడు నెలల కిందటే..హిందువుల మనోభావాలకు విరుద్ధంగా అలిపిరి జూపార్క్ రోడ్డులో నిర్మితమౌతోన్న ముంతాజ్ హెూటల్‌కు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలంటూ గత ఏడాది తిరుక్షేత్రాల రక్షణ సమితి, రాయల్ పీపుల్ ఫ్రంట్ అధ్యక్షుడు తుమ్మా ఓంకార్, రెడ్డి శేఖర్ రాయల్, సనాతన ధర్మ పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు.టీటీడీ, తిరుపతి పవిత్రతను దెబ్బతీయడానికి గత ప్రభుత్వం దేవలోక్‌లో 60 ఎకరాల్లో 20 ఎకరాలు ముంతాజ్ హెూటల్స్‌కు కేటాయించిందని ఆరోపించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఈ 20 ఎకరాల్లో వంద విల్లాలను ముంతాజ్ హెూటల్ యాజమాన్యం నిర్మించనుందని, అక్కడ విచ్చలవిడిగా మద్యం, మాంసం లాంటి విష సంస్కృతిని పెంపొందించేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని వాళ్లు మండిపడ్డారు. ఈ హెూటల్‌కు కేటాయించిన స్థలాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.టీటీడీ ఛైర్మన్ వివరణ..దీనిపై అప్పట్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించిన విషయం తెలిసిందే. 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అలిపిరి సమీపంలో దేవలోకం పేరుతో ఓ భారీ పర్యాటక ప్రాజెక్ట్‌ను నిర్మించ తలపెట్టిందని, దీనికోసం అప్పట్లో 60 ఎకరాలను కేటాయించిందని అన్నారు.రద్దు చేయాలని తీర్మానం..2019 తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దీన్ని మార్చివేసిందని, దేవలోకం ప్రాజెక్ట్‌కు కేటాయించిన 60 ఎకరాల్లో 20 ఎకరాలను ముంతాజ్ హెూటల్స్ నిర్మాణానికి మంజూరు చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రభుత్వం మారిందని, మళ్లీ ఈ వివాదం తెర మీదికి వచ్చిన నేపథ్యంలో దీన్ని రద్దు చేయాలని తీర్మానించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు.టీటీడీ పాలక మండలి సమావేశంలో సైతంఈ తీర్మానాన్ని టీటీడీ పాలక మండలి సమావేశంలో సైతం ఆమోదించామని ఆయన అన్నారు. ముంతాజ్ హెూటల్స్‌కు కేటాయించిన స్థలం లీజును వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోన్నామని చెప్పారు. ఈ మేరకు టీటీడీ పాలక మండలి ఆమోదించిన తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని మళ్లీ టీటీడీకే అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరనున్నామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.సమస్య యధాతథం..అవేవీ కూడా కార్యరూపం దాల్చ లేదనేది తాజాగా తేలిపోయింది. ముంతాజ్ హెూటల్ నిర్మాణం యధాతథంగా కొనసాగుతోందంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇదే విషయంపై తాజాగా స్వామీజీలు సైతం రోడ్డెక్కారు. భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. తిరుపతిలోని టీటీడీ అడ్మిన్ భవన్ ముందు నిరాహార దీక్షకు దిగారు.ఒకటే నినాదం..ముంతాజ్ హెూటల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని, అనుమతులను రద్దు చేయాలంటూ స్వామీజీలు ముక్తకంఠంతో నినదిస్తోన్నారు. శ్రీవారి చిత్రపటానికి పూజలను నిర్వహించిన అనంతరం దీక్షకు దిగారు. సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి సహా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సాధవులు ఇందులో పాల్గొన్నారు.చర్చనీయాంశమైన ప్లకార్డులు..ఈ సందర్భంగా సాధువులు ప్రదర్శించిన ప్లకార్డులు అందరి దృష్టినీ ఆకట్టుకున్నాయి. వారాహి డిక్లరేషన్ అంటే ఏడుకొండలకు గుండు కొట్టడమా పవన్ కల్యాణ్ గారూ.., వారాహి డిక్లరేషన్ అంటే కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనా పవన్ కల్యాణ్ గారూ.. అంటూ ఆ ప్లకార్డులపై రాశారు. అవే నినాదాలుగా వినిపించారు.

# ఏబీకి పదవి, అనూహ్య పరిణామం మద్దతుగా టీడీపీ కేడర్..

**ఢిల్లీ :**కూటమి ప్రభుత్వంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వం టార్గెట్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా దూరంగా ఉంచిన సీనియర్ ఐపీఎస్ ఏబీ వేంకటేశ్వర రావు వ్యవహారం ఇప్పుడు ప్రభుత్వంలో సంచలనంగా మారింది. సీఎం చంద్రబాబు ఆయనకు ఏపీ పోలీస్ హౌసింగ్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికీ ఆయన బాధ్యతలు తీసుకోలేదు. ఏబీవీకి మద్దతుగా టీడీపీ కేడర్ రంగంలోకి దిగింది. ఇంతకీ ఏం జరుగుతోంది.. జగన్ హయాంలోసీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వేంకటేశ్వర రావు 2014-19 చంద్రబాబు హయాంలో ఇంటలి జెన్స్ చీఫ్ గా పని చేసారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏబీ వేంకటేశ్వర రావుకు రిటైర్ అయ్యే రోజు వరకు పదవికి దూరంగా ఉంచారు. ఏబీవీ సైతం జగన్ ప్రభుత్వం పైన పోరాటం చేస్తూనే ఉన్నారు. కోర్టు ఆదేశాలతో రిటైర్మెంట్ రోజున ఆయనను తిరిగి సర్వీసులోకి తీసుకుంటూ ఉత్తర్వులు ఇచ్చారు. అదే రోజున ఆయన పదవీ విరమణ చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఏబీవీకి కీలక హెూదా కల్పించాలని టీడీపీ కేడర్ పార్టీ నాయకత్వం పైన పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చింది.పదవి ఇచ్చినా



ఇక, ఈ మధ్య కాలంలోనే ఏబీవీ కమ్మ సామాజిక వర్గ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక.. చంద్రబాబు తాజాగా ఆయన ఏపీ పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ బాధ్యతలు అప్పగించారు. ఆయనతో పాటుగా మాజీ డీజీపీ ఠాకూర్ కు ఢిల్లీలోని ఏపీ భవన్‌కు ఇంఛార్జ్ గా సలహాదారు హెూదాలో నియమించారు. ఈ నియామకం ఏబీవీతో పాటుగా జగన్ వేధింపులకు గురైన వ్యక్తిగా మద్దతుగా నిలిచిన టీడీపీ కేడర్ కు నచ్చ లేదు. ఏబీవీకి ఇదేనా ఇచ్చే గౌరవం అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. ఏబీవీ పైన జగన్ హయాంలో నమోదు చేసిన కేసులను కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకు సమీక్షించటం కూడా పార్టీ శ్రేణులకు నచ్చ లేదు. ఆ తరువాతనే ఆయనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు విడుదల అయ్యాయి. జగన్ కారణంగా వేధింపులకు గురైన వారికి ఇదేనా ఇచ్చే విలువ అంటూ పార్టీ శ్రేణులు మండిపడుతున్నారు.నిర్ణయం మారేనా

ఏబీవీ కోసం టీడీపీని ఎన్నికల్లో గెలిపించేందుకు శక్తి మేర పని చేసిన కమ్మ సామాజిక వర్గంలోని ముఖ్యులు సైతం ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు. దీంతో.. ఏబీవీకి పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, ఇప్పటి వరకు ఏబీవీ తన పదవి స్వీకరించ లేదు. ఈ పదవి ఏబీవీకి సరైనది కాదనే అభిప్రాయం టీడీపీ నేతల్లోనే వినిపిస్తోంది. ఈ పదవి లోనే కొనసాగించాలే క్యాబినెట్ హెూదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఏబీవీకి ఆర్టీసీ ఛైర్మన్ ఇస్తారనే ప్రచారం సాగింది. అయితే, రిటైర్డ్ డీజీ తిరుమల రావుకు ఆ పదవి ఖరారు చేసారు. ఇక, ఇప్పుడు ఏబీవీ ఈ పదవి స్వీకరిస్తారా.. చంద్రబాబు తన నిర్ణయం పైన పునరాలోచన చేస్తారా అనేది పార్టీలో ఆసక్తి కర చర్చగా మారుతోంది.

# రైతు భరోసాపై అధికారులను నిలదీసిన రైతులు

**నర్సింహులపేట, ఫిబ్రవరి12 :** రైతు భరోసా పడలేదని రెవెన్యూ కార్యాలయంలో అధికారులను నిలదీసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. మండలంలోని జయపురం, బాస్ తండా, బక్క తండ, ముంగిమడుగు, బోడుకా తండా, కత్తులతండాకు చెందిన రైతులు తమకు ఒక ఎకరం 15గుంటలు ఉండగా 15గంటలకు మాత్రమే రైతు భరోసా పడిందని మిగతా ఒక ఎకరానికి రైతు భరోసా ఎందుకు పడలేదని..? అధికారులతో వాగ్వాదానికి దిగారు.



రైతుల మధ్య అధికారులు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంటుండడంతో సమాచారం అందుకున్న పోలీసులు రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని అధికారులతో మాట్లాడించారు. వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ%ొ% తమ వద్ద ఎలాంటి సమస్య లేదని, రైతుల ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమవుతున్నాయన్నారు. ఆందోళన చెందవద్దని రైతుల సమస్యలను లిఖిత పూర్వకంగా తమకు అందజేయాలని దానిని ఉన్నతాధికారులకు తెలిపారు.

# హైదరాబాద్ నుంచి కాకినాడ,నర్సాపూర్ మధ్య ప్రయాణికులకు గుడ్ న్యూస్..!




**హైదరాబాద్:**హైదరాబాద్ నుంచి ఏపీలోని కాకినాడ, నర్సాపూర్ కు, అలాగే ఈ మార్గాల్లో వెళ్లే వారికి దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. వారాంతాల్లో పెరుగుతున్న ప్రయాణికుల రద్దని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్ లోని చర్లపల్లి స్టేషన్ నుంచి కాకినాడ టౌన్ స్టేషన్ కూ, అలాగే చర్లపల్లి స్టేషన్ నుంచి నర్సాపూర్ స్టేషన్ కు మధ్య ఈ ప్రత్యేక రైళ్లను నడపబోతోంది. ఇవి ఏయే తేదీల్లో నడుస్తాయన్న సమాచారంతో పాటు ఇతర వివరాలను రైల్వే విడుదల చేసింది.ఈ నెల 14, 21 తేదీల్లో చర్లపల్లి స్టేషన్ నుంచి సాయంత్రం 7.20కి బయలుదేరనున్న ప్రత్యేక ఎక్స్ ప్రెస్ (07031) రైలు కాకినాడ టౌన్ స్టేషన్ కు తర్వాతి రోజు ఉదయం 4.30కు చేరుకోనుంది. అలాగే ఈ నెల 16, 23 తేదీల్లో కాకినాడ నుంచి సాయంత్రం 6.55కి బయలుదేరే ప్రత్యేక రైళ్లు (07032) మరుసటి రోజు ఉదయం 6.50కి చర్లపల్లి స్టేషన్ కు చేరుకోనున్నాయి. ఈ రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో హాల్ట్ ఇచ్చారు. వీటిలో సెకండ్, థర్డ్ ఏసీ స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయి.అలాగే ఈ నెల 14, 21 తేదీల్లో చర్లపల్లిలో సాయంత్రం 7.15కు బయ లుదేరే (07233) ప్రత్యేక రైళ్లు .. తర్వాతి రోజు ఉదయం 5.50కి నర్సాపూర్ చేరుకుంటాయి. అలాగే ఈ నెల 16, 23 తేదీల్లో నర్సాపూర్ నుంచి రాత్రి 8 గంటలకు బయ లుదేరే ప్రత్యేక రైళ్లు (07234)తర్వాతి రోజు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుకోనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్లలో హాల్ట్ లు ఇచ్చారు. వీటిలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ ఉంటాయి.

# వైట్కసీపీలో టీడీపీ ఎమ్మెల్యే తమ్ముడి చేరికకు బ్రేక్ ఆమె కారణంగానేనా..?



**అమరావతి :**నగరి నియోజకవర్గంలో రాజకీయాలు శరవే గంగా మారుతున్నాయి. 2014,2019 వరుస ఎన్నికల్లో నగరి నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున సినీ నటి రోజా ఎమ్మెల్యేగా విజయం సాధించారు.2019 ఎన్నికల్లో పార్టీ కూడా అధికారంలోకి రావడంతో ఆమె జగన్ మంత్రివర్గంలో మంత్రిగాపని చేశారు. అయితే గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమెతో పాటు, పార్టీ కూడా దారుణంగా ఓడిపోయింది. రోజాపై గాలి భాను ప్రకాష్ ఘన విజయం సాధించారు.ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికీ, గాలి భాను ప్రకాష్ తమ్ముడు జగదీష్ ఇప్పుడు వైసీపీలో చేరడానికి రెడీ అయ్యారు. అన్నతో ఉన్న విభేదాల కారణంగా జగదీష్ వైసీపీలో చేరడానికి సన్నద్ధం అయ్యారు.దీనిలో భాగంగానే గాలి జగదీష్ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌తో భేటీ అయ్యారు. ఈ నెల 12న(బుధవారం) వైసీపీలో చేరాలని భావించారు.అయితే గాలి జగదీష్ పార్టీలో చేరితే రోజా సీటుకు ఎసరొస్తుందనే చర్చ సాగుతోంది.ఆమె వర్గం జగదీష్ రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలుస్తోంది. దీంతో జగదీశ్ చేరికకు తాత్కాలిక బ్రేక్ పడింది. రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతోనే జగదీష్ చేరిక వాయిదా పడిందనే ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో జగదీష్ నగరి ఎమ్మెల్యే సీటు కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేరిక ఆగిందనే వాదన తెర మీదకు వస్తోంది.అయితే అలాంటిది ఏమీ లేదని వైసీపీ తెలిపింది. రోజా మద్దతుతోనే గాలి జగదీష్ వైసీపీలో చేరుతున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. గాలి జగదీష్ రాకను రోజా సైతం ఆహ్వానించారని, నగరిలో తిరిగి పార్టీ అధికారంలో తేవడమే లక్ష్యంగా అందరూ కలిసి పని చేస్తారని పార్టీ నాయకులు తెలిపారు. రోజా,జగదీష్ మధ్య ఎలాంటి పోటీ లేదని, ఆమె పార్టీ సీనియర్ నాయకురాలని, ఆమెకు పార్టీలో ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా పార్టీ తెలిపింది. మంచి రోజు చూసుకుని గాలి జగదీష్ పార్టీలో చేరుతారని పార్టీ వర్గాలు ప్రకటించాయి.

# తెనాలి వైపు రైల్లో వెళ్తున్నారా ? ఇది మీ కోసమే..!

**విజయవాడ:**తెనాలి జంక్షన్ మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే ఓ అలర్ట్ జారీ చేసింది. తెనాలి జంక్షన్ లోని యార్డ్ లో ఆధునీకీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అటువైపు రాకపోకలు సాగించే పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు సమయాల్లోనూ మార్పులు చేసింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. తెనాలివైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు వీటిని గమనించాలని అధికారులు కోరారు.తెనాలి జంక్షన్ మీదుగా వెళ్లే గూడూరు-కృష్ణా కెనాల్ జంక్షన్ మూడో లైన్ నిర్మాణం కారణంగా తెనాలి రోడ్ నంబర్ 2ను ఇవాళ్టి నుచి నెల రోజుల పాటు మూసివే యనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటిం చారు. దీని వల్ల మూడు రైళ్లను ఇవాళ, రేపు రద్దు చేశారు. వీటిలో విజయవాడ-తెనాలి( 67221), తెనాలి-రేపల్లె(67231), రేపల్లె-తెనాలి (67332)రైళ్లు ఉన్నాయి. అలాగే తెనాలి-రేపల్లె మధ్య నడిచే మరో రైలు (67224)ను ఇవాళ, రేపు గంట ఆలస్యంగా నడుపుతున్నట్లు అధికారులు ప్రకటించారు.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కొత్త రైల్వే ట్రాక్ ల నిర్మాణంతో పాటు యార్డ్ ల ఆధునీకరణ, స్టేషన్ల సుందరీకరణ వంటి పలు పనులు చేపడుతున్నారు. వీటి కారణంగా అధికారులు ఎప్పటికప్పుడు రైళ్ల రాకపోకల్ని నియంత్రిస్తున్నారు. వీటి సమాచారం కూడా ఎప్పటికప్పుడు మీడియా ద్వారా విడుదల చేస్తున్నారు. కాబట్టి ప్రయాణికులు దీన్ని తెలుసుకుని రాకపోకలు సాగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు. ఇందులో భాగంగానే ఇవాళ, రేపు తెనాలి జంక్షన్ మీదుగా రేపల్లె, విజయవాడ, చెన్నై వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు వీటిని గమనించాలని కోరారు.




# బొగ్గుగనుల్లో సింగరేణి ఛైర్మన్ ఆకస్మిక తనిఖీ



**ఖమ్మం, ఫిబ్రవరి12 :** సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, శ్రీరాంపూర్ ఏరియాలోని గనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు, ఉద్యోగులతో మాట్లాడితే తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్, ఎల్వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 7, న్యూటెక్, ఆర్కె 5, ఆర్కే 6, సిహెచ్పి , ఎస్ఆర్పి ఓసీ గనుల్లో
ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగులతో మాట్లాడారు. అనంతరం ఆర్కే న్యూటెక్ గనిలో అండర్ గ్రౌండ్ కి వెళ్లి పని ప్రదేశాలను పరిశీలించారు.

# భార్యతో అసహజ శృంగారం.. ఆమె మృతి.. హైకోర్టు కీలక తీర్పు!



**ఛత్తీస్‌గఢ్ :**ఒకప్పుడు గుట్టుచప్పుడు కాకుండా జరిగే కాపురాలు ఇప్పుడు రోడ్డుకెక్కు తున్నాయని.. ఆ విషయంలో ఎవరు ఏమాత్రం ఇబ్బంది పడటం లేదని.. గుట్టుగా సాగాల్సిన సంసారం రోడ్డె క్కినా దాన్ని పెద్ద విషయంగా చాలా మంది పరిగణలోకి తీసుకోవడం లేదనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.అవును... ఒకప్పుడు నాలుగు గోడల మధ్య, కుటుంబంలోని నలుగురు మధ్య మాత్రమే ఉండే సంసార విషయాలు ఇటీవల కాలంలో రోడ్డెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఓ విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. భార్య అనుమతి లేకుండా ఆమెతో అసహజ శృంగారానికి పాల్పడటం నేరం కిందకి రాదని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు పేర్కొంది.వివరాల్లోకి వెళ్తే... భార్యతో అసహజ శృంగారం చేయడం, ఆ తర్వాత ఆమె మరణించడంతో బస్తర్ జిల్లాకు చెందిన వ్యక్తిని 2017లో పోలీసులు అరెస్ట్ చేశారు.. కేసు పెట్టారు. ఈ సందర్భంగా... మెజిస్ట్రేట్ ఎదుట ఆమె ఇచ్చిన మరణ వాంగ్మూలం ఆధారంగా జగదల్ పూర్ లోని అడిషనల్ సెషన్స్ జడ్జ్.. అతనికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిం చారు.దీంతో... ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాడు సదరు వ్యక్తి. ఈ నేప థ్యంలో ఆ పిటిషన్ ను జస్టిస్ నరేంద్ర కుమార్ వ్యాస్ ధర్మాసనం విచారించింది. తాజాగా దీనిపై తీర్పు ఇచ్చింది. ఇందులో భాగంగా... 2013 ఐపీసీ సెక్షన్ 375కి చేసిన సవరణ ప్రకారం నిం దితుడి చర్యను నేరంగా పరిగణించలేమని తెలిపింది.ఇదే సమయంలో... భార్య వయసు 15 ఏ ళ్లు దాటి ఉన్నప్పుడు భర్త చేసే ఎలాంటి లైంగిక చర్య అయినా అత్యాచారం కిందకు రాదని.. ఇక సమ్మతి అనేదానికి ప్రాధాన్యం లేదని వివరించింది. ఇదే సమయంలో.. నిందితుడిని వెం టనే జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. దీంతో... ఈ తీర్పు సంచలనంగా మారింది.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆరెస్స్ ఎందుకు దూరం?




**హైదరాబాద్ :**రెండు దఫాలు వరుసగా రాష్ట్రాన్ని పాలించిన పార్టీ.. అసలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటానికి తామే కారణం అని చెప్పే పార్టీ.. అలాంటి పార్టీ ఆ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో పోటీ చేయకూడదని భావిస్తుందనే విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలోనే ఎలాంటి బీఆ రెస్స్ కు ఎలాంటి పరిస్థితి అనే కామెంట్లు వినిపిస్తున్నాయి.అవును... అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచీ బీఆరెస్స్ పరిస్థితి రకరకాలుగా ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ విజయం సాధించకపోవడంతో రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.ఇందులో భాగంగా... బీఆరెస్స్ పార్టీ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదనే కథనాలు ఇప్పుడు వైరల్ గా మారాయి. 2001లో స్థాపించబడిన ఈ తర్వాత టీఆరెస్స్ / బీఆరెస్స్ తొలిసారిగా మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెబుతున్నారు. అయితే... అందుకు గల ప్రధాన కారణం ఏమిటనేది ఆసక్తిగా మారింది.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు కరీంనగర్, మెదక్, ఖమ్మం, ఆదిలాబాద్, నల్గొండ, వరంగల్, నిజామాబాద్ జిల్లాలను కవర్ చేస్తాయి. ఈ సమయంలో ఇలాంటి కీలక జిల్లాల్లో జరిగే ఎన్నికల్లో రిజల్ట్ అటో ఇటో అయితే అది క్యాడర్ ను మరింత ప్రభావితం చేస్తుందని బీఆరెస్స్ అధినాయకత్వం భావిస్తుందా అనే చర్చ తెరపైకి వచ్చింది.కారణం ఏదైనప్పటికీ.. ఆ ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆరెస్స్ నిర్ణయించిందనే చర్చ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.మరోపక్క బీఆరెస్స్ పోటీ చేయకపోవడంపై పొలిటికల్ కామెంట్స్ పీక్స్ కి చేరుతున్నాయి. ఇందులో భాగంగా.. బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇస్తున్నందుకే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆరెస్స్ తన అభ్యర్థులను నిలబెట్టకూడదని నిర్ణయించుకుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓడిపోతామని తెలిసే బీఆరెస్స్ ఈ జాగ్రత్త చర్యలు అని ఆయన అన్నారు.

# భార్యపై అనుమానం.. చంపేసి డయల్ 100కు ఫోన్ చేశాడు



**హైదరాబాద్ :**వీడ్నేం అనాలి అనుమానం భూతంతో భార్యను సందేహించటమే కాదు ఆమెను చంపేసి డయల్ 100కు ఫోన్ చేసిన షాకింగ్ ఉదంతం హైదరాబాద్ లో చోటు చేసుకుంది. కూకట్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ ఉదంతం వివరాల్ని చూస్తే.. 22 ఏళ్ల మహ్మద్ నస్రీన్ కు అబ్దుల్ రహీంకు ఐదేళ్ల క్రితం పెళ్లైంది. నస్రీన్ ఇంట్లోనే ఉండగా.. భర్త మాత్రం ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో వార్డు బాయ్ గా పని చేస్తుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలు.ప్రస్తుతం హబీబ్ నగర్ లోని ఒక అద్దె ఇంట్లో ఉండేవారు. కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న అతడు.. ఆమెను ఇబ్బంది పెడుతూ ఉండేవాడు. దీంతో వీరిద్దరి మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటూ ఉండేవి. ఈ నేపథ్యంలో పిల్లల్ని నస్రీన్ తన తల్లిదండ్రుల వద్దకు పంపేసింది. ఇద్దరు ఇల్లు మారాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్ లోని ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నారు.ఇంటికి అడ్వాన్సుగా రూ.500 చెల్లించి.. మంగళవారం ఉదయం ఇంటిని క్లీన్ చేసుకోవటానికి ఇద్దరు అక్కడకు వెళ్లారు.ఈ క్రమంలో వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. దీంతో ఆవేశానికి గురైన అతను బండరాయితో భార్య తల మీద మోది చంపేశాడు. అనంతరం అదే విషయాన్ని డయల్ 100కు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లగా.. అప్పటికే అతడు నడుచుకుంటూ బాలానగర్ పోలీసుస్టేషన్ కు వెళ్లి లొంగిపోవటం గమనార్హం. అయితే.. హత్యానేరం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావటంతో.. నిందితుడ్ని కూకట్ పల్లి పోలీసులకు అప్పజెప్పారు

# నేటి నుంచే మినీ మేడారం.. భారీగా తరలివస్తున్న భక్తులు



**మేడారం:**ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. ఈరోజు నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు.ఈరోజు మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంచనున్నారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది. నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులతో పాటు పలు శాఖల అధికారులు, వెయ్యి మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు..

# మన దేశంలో బంగారం ధరని ఎవరు డిసైడ్ చేస్తారు?



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి12:** బంగారానికి భారతీయులకు విడదీయలేని సంబంధం ఉంది. ప్రపంచంలో మరే దేశ పౌరులు సైతం భారతీయుల మాదిరి బంగారాన్ని ప్రేమిస్తారని చెప్పలేం. స్వర్ణాన్ని అమితంగా ఆరాధించే భారతీయులు తమ స్థాయికి మించి కూడా బంగారాన్ని కొనుగోలు చేసే సందర్భాలు బోలెడు. బంగారాన్ని పెట్టుబడిగా.. భవిష్యత్తుకు బాసటగా కొనుగోలు చేసే ధోరణి కనిపిస్తుంది. దాన్నో ఆభరణం మాదిరే కాదు.. ఫ్యూచర్ అవసరాల్నితీర్చే ముఖ్యమైన వస్తువుగా.. తమ ఆశల్ని తీర్చే ఆభరణంగా చూడటం తెలిసిందే.గడిచిన కొద్ది రోజులుగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా చేసుకొని చెలరేగిపో తున్నాయి. రోజుకో కొత్త రేటుతో జీవిత కాల గరిష్ఠాన్ని నమోదు చేస్తూ.. రికార్డుల మీద రికార్డుల్ని క్రియేట్ చేస్తున్నాయి. ఇం తకూ మన దేశంలో బంగారం ధరల్ని ఎవరు డిసైడ్ చేస్తారు. ఏ రోజు.. ఏ సమయానికి ఎంత ధర ఉండాలన్న విషయాన్ని నిర్ణయించి.. నిర్ధారించేది ఎవరు? అన్నది ఒక ప్రశ్న. బంగారాన్ని దాని స్వచ్ఛత ఆధారంగా మూడు రకాలుగా వర్గీకరి స్తారు. 18 క్యారెట్.. 24 క్యారెట్.. 24క్యారెట్ అన్న మూడు కేటగిరిలో బంగారం లభిస్తుంది. ఫిబ్రవరి పదకొండు నాటికి 10 గ్రాముల 24 క్యారెట్స్ బంగారం ధర రూ.87,380గా ఉంటే.. 22 క్యారెట్స్ పది గ్రాముల బంగారం ధర రూ.80,100గా ఉంది. అదే 18 క్యారెట్స్ 10 గ్రాముల బంగారం ధర రూ.65,540గా ఉంది. ఇదంతా బాగానే ఉంది కానీ.. అసలు ప్రశ్న. రోజువారీ బంగారం ధరను డిసైడ్ చేసేది ఎవరు? అన్నది చూసినప్పుడు 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్' సంస్థ ఈ పని చేస్తుందిఈ సంస్థ మాత్రమే బంగారం ధరను రోజువారీగా డిసైడ్ చేస్తూ ఉంటుంది.ఇందులో దేశంలోని అతి పెద్ద బంగారు డీలర్స్ ఉంటారు. నిత్యం వీటి ధరల్ని అంతర్జాతీయ డిమాండ్.. సప్లై.. దిగుమతి పన్నులు.. కరెన్సీ హెచ్చుతగ్గులు.. స్థానిక పన్నులు లాంటి అంశాల్ని బేరీజు వేసుకొని డిసైడ్ చేస్తారు. గడిచిన కొద్దిరోజులుగా దేశంలో బంగారం ధరలు భారీగా పెరగటానికి కారణాలేమిటన్నది చూస్తే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్స్ గా చెప్పొచ్చు. దీంతో చాలామంది బంగారం మీద పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపటం కూడా బంగారం ధరలు భగ్గుమనటానికి కారణంగా చెప్పొచ్చు. రియల్ ఎస్టేట.. స్టాక్ మార్కెట్.. మ్యూచువల్ ఫండ్స్..లాంటి వాటిలో మాత్రమే కాకుండా బంగారం మీద కూడా పెట్టుబడులు పెడుతున్నారు. ఎక్కడైనా కొంత నష్టాలు రావొచ్చు కానీ బంగారం మాత్రం సిరులు తేవటం ఖాయమన్న కారణంగా కూడా ఇందులో అధికంగా చెప్పక తప్పదు.

# ఏక్ నాథ్ షిండే కుంపటి పెడుతున్నారా ?

**మహారాష్ట్ర :**రెండున్నరేళ్ళ క్రితం ఏక్ నాథ్ షిండే అన్న పేరు జాతీయ స్థాయిలో మారు మోగిపోయింది. ఆయన శివసేనలో విధేయ నాయకుడు. బాల థాక్రే ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చి ఆ తరువాత కుమారుడు ఉద్ధవ్ థాక్రే నాయకత్వాన్ని సైతం బలపరచి శివసేనకు దన్నుగా ఉన్న నేత. అటువంటి ఏక్ నాథ్ షిండే ఉద్ధవ్ థాక్రేకు హ్యాండ్ ఇచ్చి బీజేపీ వైపు వచ్చేశారు.తన దగ్గర ఉన్న ఎమ్మెల్యే బలాన్ని మద్దతుగా ఇచ్చి మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వీలు కల్పించారు. అయితే ఆనాడు ఏక్ నాథ్ షిండే బీజేపీకి దేవుడిలా ఆదుకున్నారు. అందుకే ఆయనకే సీఎం సీటు ఇచ్చేశారు. అది ఏక్ నాథ్ షిండే సైతం ఊహించలేనిది. అయితే తనకు దక్కిన ఉన్నతమైన పదవిని జాగ్రత్తగాన షిండే చేస్తూ తనదైన పాలనతో జనాలలో కొంత మంచి ఇమేజ్ నే సాధించారు.ఇక 2024లో ఎన్నికలు వచ్చాయి. మహాయుతి పేరిట కూటమి కట్టి బీజేపీ ఏక్ నాథ్ షిండే శివసేన, అలాగే ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ లతో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు. బంపర్ విక్టరీ కొట్టారు. విపక్షాన్ని ఊది పారేశారు. ఆ తరువాత మొదలైంది అసలు రచ్చ. తనకే మళ్ళీ సీఎం పీఠం దక్కుతుందని భావించారు ఏక్



నాథ్ షిండే. కానీ అలా జరగలేదు. ఈసారి బీజేపీ ఈ పదవి తీసుకుంది. ఉప ముఖ్యమంత్రి పదవిని షిండేకు ఇచ్చింది. దాంతో కొన్నాళ్ళ పాటు ఆయన అసంతృప్తిగా ఉన్నా చేసేది లేక చివరికి ఆ పదవిలో కుదురుకున్నారు. కానీ ఆయన వర్గీయులకు అన్యాయం జరుగుతోందని పదవుల విషయంలో సరైన న్యాయం దక్కడం లేదన్న వేదన షిండేలో ఉంది. జిల్లాలలో నియమించే సంరక్షక మంత్రి పదవి కోసం శివసేన నేత రాయ్ గడ్ జిల్లాలో ఆశించారు. అలా శివసేనకు చెందిన భగత్ గొగోవాలేకి ఈ పదవిని ఇప్పించాలని షిండే కూడా అనుకున్నారు.జిల్లాల అభివృద్ధిలో నిధుల విడుదల ఖర్చు చేసే విషయంలో ఈ సంరక్షణ మంత్రులదే కీలకమైన పాత్ర. అందుకే ఈ పదవి కోసం శివసేన నేతలు కోరుకుంటున్నారు. కానీ ఈ పదవి మీద ఎన్సీపీ కూడా కన్నేసింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ఈ పదవిని ఎన్సీపీకి ఇవ్వాలని చూడడంతో షిండే వర్గం రగిలిపోతోంది. తమకు ఆధిపత్యం ఉన్న రాయ్ గఢ్ జిల్లాలో ఎన్సీపీకి పదవి ఏంటని మండిపోతున్నారు.ఈ క్రమంలో ఎన్సీపీ అధినేత ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ రాయ్ గఢ్ జిల్లా మీటింగ్ నిర్వహించారు. దీనిని శివసేన వర్గం ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. దాంతో ఏదో జరుగుతోంది మయాయుతి కూటమిలో ముసలం పుట్టిందని అంటున్నారు. షిండే తన పూర్వం పార్టీ అయిన ఉద్ధవ్ థాక్రే శివసేనతో చేతులు కలుపుతారా లేక సొంతంగా రాజకీయం చేస్తారా లేక ప్రభుత్వాన్ని తన వైపు తిప్పుకుంటారా అన్న చర్చ సాగుతోంది. అధికారంలోకి వచ్చి నెలలు కాలేదు అపుడే లుకలుకలు రావడంతో పాటు ఏక్ నాథ్ షిండే కుంపటి మెల్లగా రాజుకుంటోంది అని అంటున్నారు.

# అవినీతిలో మన ర్యాంక్ అదిరిపోయిందిగా?



**సింగపూర్ :**పాలకులు ఎవరున్నా.. మన దేశంలో అవినీతికి అడ్డుకట్ట వేయటం సాధ్యం కాదా? అవినీతి వ్యవస్థలో వేళ్లూరుకు పోవటమే కాదు.. అంతకంతకూ దాని వేళ్లు మరింత లోతుల్లోకి వెళ్లిపోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తుంది. తాజాగా విడుదలైన ర్యాంకింగ్ సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇప్పటివరకు కేంద్రంలో కొలువు తీరిన ప్రభుత్వాలకు.. మోడీ హయాంకు మధ్య ఒక తేడా ఉంది. గతంలో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం కొలువు తీరినా మొదటి ఐదేళ్లు ఓకే. రెండో టర్మ్ వచ్చేసరికి.. అవినీతి పుట్టలు బద్ధలవుతూ ఉంటాయి.కానీ.. మోడీ హయాం అందుకు భిన్నం. పదేళ్లు నాన్ స్టాప్ గా పాలన సాగించి.. మరో ఐదేళ్లకు ప్రజల నుంచి అనుమతి పొంది.. అప్పుడే ఏడాది దాటేస్తున్న వేళ.. అవినీతిలో భారత ర్యాంకింగ్ గతంతో పోలిస్తే మెరుగ్గా ఉండాలి కదా? అందుకు భిన్నంగా ఉండటంలో అర్థమేంటి? తాజాగా అవినీతికి సంబంధించిన ర్యాంకింగ్ విడుదల కాగా.. అందులో భారత్ స్థానం మరింత దిగజారింది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లోని అవినీతిని లెక్క కడుతూ.. భారత్ ర్యాంకింగ్ ను డిసైడ్ చేశారు.2022లో భారత్ ర్యాంక్ 85గా ఉంటే.. 2023లో 93వ స్థానంలోకి దూసుకెళ్లింది. తాజాగా మరో అడుగు ముందుకు వేసి.. 96వ స్థానానికి చేరుకుంది. అంటే.. గడిచిన రెండేళ్లలో అవినీతిలో మన దేశ ర్యాంక్ మరింత దిగజారటమే కాదు.. అంతకంతకూ దరిద్రపుగొట్టు స్థానానికి చేరుకుంటున్న వైనాన్ని తెలియజేస్తుందని చెప్పాలి. ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏ మేరకు ఉందో నిపుణులు.. వ్యాపారవేత్తల అభిప్రాయాలు తీసుకొని ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ సున్నా నుంచి వంద మధ్య పాయింట్లను కేటాయించారు.సున్నా అయితే అవినీతి ఎక్కువగా పేర్కొంటున్నారు. ప్రపంచంలో అవినీతి అత్యంత తక్కువగా ఉన్న దేశంగా డెన్మార్క్ తొలి స్థానంలో నిలవగా.. ఫ్లిన్లాండ్ రెండో స్థానంలో.. సింగపూర్ మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో న్యూజిలాండ్.. లక్సంబర్గ్ నిలిచాయి. టాప్ 5 స్థానాల్లో ప్రపంచానికి పెద్దన్న అమెరికాకు చోటు దక్కకపోవటమే కాదు.. సంపన్న దేశాలు లేకపోవటం గమనానార్హం. కఠిన చట్టాలు ఉంటాయని చెప్పే సౌదీ అరేబియా లాంటి దేశాలు సైతం టాప్ 5 అవినీతి రహిత దేశాల జాబితాలో లేకపోవటం విశేషం.


ఇక.. మనకు ఇరుగుపొరుగు దేశాలైన పాకిస్థాన్.. శ్రీలంక.. బంగ్లాదేశ్ దేశాలు మనకంటే ఘోరమైన స్థానాల్లో ఉన్నాయి. మన కంటే కాస్త మెరుగైన స్థానంలో చైనా నిలిచింది. అత్యంత అవినీతి దేశంగా సౌత్ సూడాన్ నిలిచింది. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ అవినీతి ఒక సమస్యగా ఉందని.. అవినీతి పర్యావరణ చర్యలకు ప్రధాన ముప్పుగా మారిందన్న మాట.. ఆందోళనకు గురి చేసేదిలా ఉందని చెప్పక తప్పదు.

# ఈసారి ఫ్యామిలీ ఫ్యామిలీ సైబర్ అరెస్ట్ ఎంత దోచేశారో తెలుసా?

**ఢిల్లీ :**నిత్యం ఎదో ఒక మూల సైబర్ క్రైమ్ బాధితులు తెరపైకి వస్తూనే ఉన్నారు. ఇంకో పక్క పోలీసులు, ప్రభుత్వాలు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ సరికొత్త పంథాలు అనుసరిస్తూ సైబర్ నేరగాళ్లు జూలు విధిలిస్తూనే ఉన్నారు. బాధితులు లబో దిబో మంటూనే ఉన్నారు! ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఫ్యామిలీ మొత్తం డిజిటల్ అరెస్టైన విషయం తెరపైకి వచ్చింది.

అవును... ఇటీవల సైబర్ నేరగాళ్లు తాము ప్రభుత్వ అధికారులమని చెప్పడంతో పాటు ఆ అధికారుల యూనిఫామ్ లో కనిపిస్తూ వీడియోకాల్స్ చేస్తున్నారు. దీంతో.. అతడు నిజమైన అధికారా కాదా అని ఆలోచించే అంత గ్యాప్ కూడా ఇవ్వకుండా.. నెక్స్ట్ మరో డిపార్ట్మెంట్ నుంచి మరో అధికారి కాల్ చేస్తున్నట్లు చేస్తుంటారు. ఇలా ఫోన్ కాల్స్ తో ఉక్కిరిబిక్కిరి చేసేస్తుంటారు.

ఈ నేపథ్యలో ఇటీవల ఢిల్లీలోని నొయిడాకు చెందిన ఓ కుటుంబం డిజిటల్ అరెస్ట్ కు గురైందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో ఓఆ కుటుంబం నుంచి అయిదు రోజుల్లో కోటి రూపాయలకు పైగా కాజేశారు సైబర్ నేరగాళ్లు. ఈ సందర్భంగా... తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి ఈ మోసానికి పాల్పడ్డారు.ఈ ఘటనలో చంద్రబాన్



పలివాల్ అనే వ్యక్తి కుటుంబం బాధితులుగా మిగిలారు! ఈ సందర్భంగా తాజాగా ఈ ఘటనపై చంద్రబాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసలేం జరిగిందనే విషయాన్ని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ఫిబ్రవరి 1వ తేదీన ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి తమకు ఫోన్ కాల్ వచ్చిందని చెప్పాడు.

ఈ సందర్భంగా స్పందించిన అవతలి వ్యక్తి.. టెలికాం రెగ్యులేటరీ బోర్డుకు ఫోన్ చేయాలని.. లేదంటే సిమ్ కార్డు బ్లాక్ చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు.

అనంతరం కాసేపటికే మరో వ్యక్తి ఫోన్ చేసి.. మీ కేసు ముంబై క్రైమ్ బ్రాంచ్ వద్ద ఉందని బెదిరింపులకు పాల్పడ్డాడట. ఈ సమయంలో 10 నిమిషాలు గ్యాప్ ఇచ్చినట్లు తెలిపాడు.ఆ తర్వాత మరో వ్యక్తి ఫోన్ చేసి తానొక ఐపీఎస్ అధికారి అని వీడియో కాల్ చేసినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా ముంబైలోని కొలావా పోలీస్ స్టేషన్ నుంచి చేస్తున్నట్లు చెబుతు.. చంద్రబాన్ పై 24 కేసులు నమోదు అయినట్లు చెప్పాడట. ఇందులో మనీ ల్యాండరింగ్ కోణంలోనూ విచారణ కొనసాగుతున్నట్లు తెలిపాడట.ఇదే సమయంలో తన భార్య, కుమార్తె ను కూడా డిజిటల్ అరెస్ట్ చేసినట్లు చంద్రబాన్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ సమయంలో ఫైనల్ గా... తాము అడిగిన మొత్తం చెల్లించాలని, అలాకానిపక్షంలో అరెస్ట్ తప్పదని బెదిరింపులకు పాల్పడినట్లు చెబుతున్నారు. దీంతో... సుమారు ఒక కోటి 10 లక్షలు చెల్లించినట్లు చంద్రబాన్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడని తెలుస్తోంది.ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... ఏ పోలీసూ వీడియో కాల్ చేసి డబులు డిమాండ్ చేయరని, బెదిరింపులకు పాల్పడరని.. ఆ విషయంలో ప్రజలు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు!

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సీసీఐ పత్తి కొనుగోళ్లలో కదిలిన

# అక్రమాల డొంక!

**ఆదిలాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా భారత కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) ద్వారా రైతుల పేరిట పత్తి కొనుగోళ్లలో భారీ అక్రమాల గుట్టు బట్టబయలైంది. సిసిఐ కొనుగోళ్లలో గిట్టుబాటు ధర లభిస్తుందనే అత్యాశతో మార్కెటింగ్ అధికారులతో కుమ్మక్కై మధ్య దళారులు రైతుల పేరిట టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలతో పత్తి అమ్మకాలు సాగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది రైతులు, ఎన్ని ఎకరాల్లో పత్తి పంట సాగు అయిందనే వివరాలను వ్యవసాయ శాఖ ముందుగానే సేకరించి మార్కెటింగ్ శాఖకు నివేదించింది. ఈ మేరకు మార్కెటింగ్ అధికారులు యాప్ కూడా రూపొందించి రైతుల వివరాలు నమోదు చేశారు. సీసీఐ కేంద్రాల వద్ద రైతులు విక్రయించే పత్తి ముడి సరకు బదులు కొందరు రైతుల పేరిట దళారులు వ్యవసాయ శాఖ ధ్రువీకరణ పత్రం లేకుండా, ఆధార్ కార్డులు నమోదు చేయకుండా మార్కెటింగ్ అధికారులతో కుమ్మక్కై భారీ ఎత్తున పత్తి అమ్మకాలు జరిపినట్టు తెలిసింది. ఈ మేరకు సిసిఐ పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్టు విచారణలో తేలడంతో ఏడుగురు మార్కెటింగ్ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైదరాబాద్ రీజియన్ లోను పత్తి కొనుగోళ్ల అక్రమాల బండారం బయట పడగా మరో ఏడుగురి పై వేటు పడినట్టు తెలిసింది. సీసీఐ పత్తి కొనుగోళ్ల లో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండానే రైతుల పేరిట భారీ ఎత్తున పత్తి కొనుగోళ్లు జరిగినట్టు తేలింది. దిగుబడి కంటే రెట్టింపు స్థాయిలో కొనుగోలు జరగడం అక్రమాలకు ఆస్కారం ఏర్పడింది. దీంతో బాధ్యులైన వరంగల్ రీజియన్ పరిధిలోని మార్కెటింగ్ కార్యదర్శులు ఏడుగురిపై సస్పెన్షన్




వేటుపడింది. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మార్కెటింగ్ కార్యదర్శి కాంబ్లె మధుకర్ (అదిలాబాద్ ఇంచార్జ్ ), చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రామాంజనేయులు, జనగామ కార్యదర్శి సంగినేని శ్రీనివాస్, పెద్దపల్లి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి శ్రీనివాస్, చిన్నకోడూరు కార్యదర్శి పరమేశ్వర్ సస్పెన్షన్ వేటుకు గురైన వారిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్ల అక్రమాలపై వారం రోజులపాటు బిజినెస్ అధికారుల బృందాలు విచారణ జరిపాయి. వరంగల్ రీజియన్ తో పాటు హైదరాబాద్ రీజియన్ లోను టెంపరరీ రిజిస్ట్రేషన్ లేకుండా రైతుల పేరిట బురిడీ కొట్టించి మార్కెటింగ్ అధికారులతో చేతులు కలిపి పెద్ద ఎత్తున కొనుగోలు జరిగినట్టు తేలింది. ఈ మేరకు కొందరిపై సస్పెన్షన్ వెయిట్ వేసేందుకు మార్కెటింగ్ ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.

## భారీ అగ్నిప్రమాదం.. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం

**విజయవాడ, ఫిబ్రవరి 12:** విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్‌ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హోం మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు



ఆయన వివరించారు. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని.. దాంతో ఎగ్జిబిషన్‌లోని దుకాణాలు దగ్ధమైనాయని మంత్రి అనితకు ఏసీపీ దుర్గారావు తెలియజేశారు. వేసవి ప్రారంభమైన నేపథ్యంలో అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వ్యాపారులు బాధ్యతగా వ్యవహరించేలా చూడాలని పోలీసు ఉన్నతాధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు. ఇక ఇదే అగ్ని ప్రమాదంపై విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ మాట్లాడుతూ.. ఈ అగ్ని ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర పేలడమే కారణమన్నారు. ఈ ప్రమాదంలో రెండు షెడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు. అయితే ఈ ఎగ్జిబిషన్‌కి పర్మిషన్ టైమ్ అయిపోయినప్పటికీ ఎందుకు ఉంచారనే అంశంపై విచారణ చేపట్టామని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో హై టెన్షన్.. అసలు కారణమిదే

**హైదరాబాద్:** టప్పచబుత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు (బుధవారం) తెల్లవారుజామున హనుమాన్ దేవాలయంలో శివాలయం ఉంది. అయితే ఈ ఆలయంలో శివలింగం వెనుక భాగంలో గుర్తుతెలియని దుండగులు మాంసపు ముద్దను వేయడంతో ఉదయం దర్శనానికి వచ్చిన భక్తులు ఇది గమనించి ఆందోళనకు గురయ్యారు దీంతో పెద్ద ఎత్తున హిందూ సంఘాలు, హిందువులు దేవాలయం వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమకు న్యాయం జరగాలని నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సిబ్బంది, భక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ ఘటనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆలయాలను అపవిత్రం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అనేక చోట్ల ఇదే జరిగిందని అన్నారు. పోలీసులు ఇలాంటి కేసుల్లో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సీరియస్ అయ్యారు.



పవిత్ర ఆలయాల్లో కొంతమంది కావాలని ఆవు మాంసం పడేస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు. ఆలయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని హైదరాబాద్ జాయింట్ సీపీ విక్రమ్ సింగ్ హెచ్చరించారు. సంఘటన స్థలాన్ని ఇవాళ సీపీ విక్రమ్ సింగ్ పర్యవేక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇక్కడ సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని ఈరోజు సాయంత్రం వరకు అక్కడ సీసీటీవీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ఒక కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కచ్చితంగా పోలీసులు నిందితులను పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతవరకు సమన్వయం పాటించాలని ప్రజలను కోరారు.

# మరోసారి కుల గణన సర్వే

**హైదరాబాద్, ఫిబ్రవరి 12:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు. గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి



తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది

## హోంగార్డులకు జీతాలేవి.. రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు ఫైర్

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. హోం గార్డులకు జీతాలు చెల్లించక పోవడం పట్ల రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు



చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హోంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## రెండు నెలలు తేనె-నిమ్మకాయ నీరు తాగితే.. ఫలితం ఏంటో చెప్పిన హర్ష్ గోయెంకా..



ఈ ప్రపంచంలో అత్యధిక మందిని వేధిస్తున్న సమస్య ఊబకాయం అనారోగ్య కారణాల రీత్యా అధికంగా ఉన్న బరువును తగ్గించుకోవడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. వాకింగ్, జిమ్ వంటి శారీరక శ్రమతో పాటు డైటింగ్ కూడా చేస్తుంటారు. బరువు తగ్గడం కోసం ఎవరేం చెబితే అది చేస్తుంటారు. చాలా మంది ఉదయాన్నే నిమ్మకాయ నీటిలో తేనె కలుపుకుని తాగితే మంచిదని చెబుతుంటారు. చాలా మంది ఆ చిట్కాను పాటిస్తుంటారు. అందరిలాగానే హర్ష్ గోయెంకా కూడా ఆ ప్రయత్నం చేశారట. రెండు నెలల పాటు ఉదయాన్నే నిమ్మకాయ నీటిలో తేనె కలుపుకుని తాగారట. ఆ తర్వాత ఏం జరిగిందో ఆయన ట్వీట్ చేశారు. రెండు నెలల పాటు ప్రతి రోజు ఉదయాన్నే నిమ్మ కాయ నీటిలో తేనె కలుపుకుని తాగితే రెండు కేజీలు తగ్గుతావని నాకు ఒకరు చెప్పారు. నేను అలాగే చేశాను. రెండు నెలల తర్వాత చూసుకుంటే రెండు కేజీల నిమ్మకాలు, మూడు కేజీల తేనె తగ్గాయి అంటూ ఫన్నీగా ట్వీట్ చేశారు. ఈ ఫన్నీ ట్వీట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. హర్ష్ గోయెంకా ట్వీట్‌పై చాలా మంది తమ స్పందనలను తెలియజేస్తున్నారు. నిమ్మకాయలోని విటమిన్-సి, యాంటీ-ఆక్సిడెంట్లను పుష్కలంగా కలిగి ఉండే తేనె ఉదయాన్నే మెటబాలిజమ్‌ను పెంచుతాయని, బరువును తగ్గిస్తాయని చాలా మంది నిపుణులు కూడా పేర్కొంటున్నారు. ఈ పానీయం ఉదయాన్నే పేగు కదలికలను మెరుగుపరిచి మలబద్ధకం నివారణకు కూడా అద్భుతమైన ఔషధంగా పని చేస్తుందని చాలామంది కామెంట్లు చేస్తున్నారు.

## క్యాబేజీ ఆకులు కీళ్ల నొప్పులను తగ్గించగలవా..



క్యాబేజీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అధిక పోషకాలు కలిగిన కూరగాయ. దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే, బరువు తగ్గడానికి ఇది సహాయపడుతుందని అంటారు. అదేవిధంగా, అనారోగ్యాలను నివారించడంలో కూడా ఇది సహాయపడుతుంది. కానీ, చాలా మంది దీనిని తినడానికి ఇష్టపడరు. అయితే, క్యాబేజీ ఆకులను మీ పాదాలకు చుట్టుకుంటే, ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పి, వాపు నుండి ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. క్యాబేజీ ఆకులను పాదాల చుట్టూ చుట్టడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయని ఉంది. క్యాబేజీ ఆకులను ఉపయోగించడం ద్వారా ఆర్థరైటిస్ నుండి ఉపశమనం పొందవచ్చని రమాదేవి అనే డాక్టర్ పోస్ట్‌లో పేర్కొంది. కీళ్ల నొప్పులకు క్యాబేజీ ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని తెలిపింది.

## గుడ్ న్యూస్.. మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదల



**హైదరాబాద్ :** తెలంగాణ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తోంది. ఇప్పటివరకు రెండు ఎకరాల లోపు భూమిని కలిగిన రైతుల ఖాతాల్లో నగదును జమ చేసిన ప్రభుత్వం ఇవాళ్టి నుంచి మూడెకరాల లోపు భూమి కలిగిన అన్నదాతల ఖాతాల్లో పంట పెట్టుబడి డబ్బులను జమ చేస్తోంది. ఈ మేరకు మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు ఎకరానికి రూ.6వేల చొప్పున రైతుభరోసా నిధులు జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మూడు ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రూ.1,230 కోట్లు జమ చేసింది. ఇప్పటి వరకు రైతు భరోసా కింద తెలంగాణ ప్రభుత్వం రూ.3,487.25 కోట్లు పంపిణీ చేసింది. డీబీటీ పద్ధతదిలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. గత సర్కారు పెట్టుబడి సాయాన్ని రైతుబంధు పేరుతో అమలు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా ఈ పథకాన్ని రైతు భరోసాగా మార్చారు. ఈ పంట పెట్టుబడి సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.12వేలకు కూడా పెంచారు.

దీంతో ఎకరానికి ప్రతి రైతు ఖాతాలో రూ.6వేలు జమ అవుతాయి. ప్రతి ఏడాదికి రైతుభరోసా కింద రెండు సార్లు పంట పెట్టుబడి సాయం రైతులకు అందుతుంది. రైతు భరోసా స్కీమ్ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా రూ.20 వేల కోట్లను రైతుల ఖాతాలో జమ చేయనుంది. ప్రస్తుతం తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూముల నుంచి మొదలుకొని ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న భూములకు నిధులను విడుదల చేస్తున్నారు.

## నేటి నుంచే మినీ మేడారం.. భారీగా తరలివస్తున్న భక్తులు



**తెలంగాణ:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. ఈరోజు నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. ఈరోజు మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంచనున్నారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు.

# క్లీన్‌స్వీప్ లక్ష్యంగా విజయాలు సాధించిన టీమిండియా



అహ్మదాబాద్: వరుసగా రెండు వన్డేల్లో అద్భుత విజయాలు సాధించిన టీమిండియా ఇప్పుడు క్లీన్‌స్వీప్‌పై కన్నేసింది. దీంట్లో భాగంగా బుధవారమిక్కడి నరేంద్ర మోదీ మైదానంలో ఇంగ్లండ్‌తో జరిగే ఆఖరిదైన మూడో వన్డేలో తలపడనుంది. రెట్టించిన ఉత్సాహంతో ఉన్న రోహిత్ సేన ఈ మ్యాచ్‌ను కూడా ఖాతాలో వేసుకోవాలనుకుంటోంది. తద్వారా ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో సగర్వంగా బరిలోకి దిగే అవకాశం ఉంటుంది. అటు వరుసగా టీ20, వన్డేల్లో సిరీసలను కోల్పోయిన బట్లర్ సేనకు ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది. పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు మెకల్లమ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాక ఆ జట్టు పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. బజ్‌బాల్ గేమ్‌ను అలవాటు చేసుకున్న ఈ టీమ్ భారత్‌లో తమ స్థాయికి తగ్గ ఆటతీరును కనబర్చడం లేదు. కనీసం నేటి మ్యాచ్‌లోనైనా గెలిచి ఓదార్పు విజయంతో సీటీలో అడుగుపెట్టాలనుకుంటోంది. ఏదేమైనా సీటీ ముందు ఇరు జట్లకు ఇదే ఆఖరి సన్నాహకం కావడంతో ఎలాంటి అలక్ష్యం లేకుండా పోరాడాలనుకుంటున్నాయి. ఇక లక్షకు పైగా సామర్థ్యం కలిగిన స్థానిక స్టేడియంలో భారత జట్టు చివరిసారి వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో ఆడి ఓడింది.రెండో వన్డేలో ఇంగ్లండ్ బ్యాటర్లు విశేషంగా రాణించారు. టాప్-6 ఆటగాళ్ల జోరుతో స్కోరు 300 దాటగలిగింది. కానీ భారీస్కోరును కాపాడుకునే క్రమంలో బౌలర్లు ప్రభా వం చూపలేకపోయారు. భారత్ అలవోకగా లక్ష్యాన్ని పూర్తి చేయగలిగింది. కటక్‌లో ఛేజింగ్ జట్టుకు విజయావకాశాలు ఉంటాయని తెలిసి కూడా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోవడం ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టింది. అలాగే పేసర్ ఆర్చర్‌కు విశ్రాంతినివ్వడమూ దెబ్బతీసింది. కాగా, ఈ మ్యాచ్‌లో ఆర్చర్‌తో పాటు బ్రెండన్ కార్స్‌ను ఆడించే అవకాశం ఉంది. స్పిన్నర్ ఆదిల్ రషీద్ మాత్రం నిలకడగా రాణించగలుగుతున్నాడు.తుది జట్లు (అంచనా)భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, విరాట్, శ్రేయాస్, రాహుల్/పంత్, హార్దిక్, జడేజా/సుందర్, అక్షర్, వరుణ్, రాణా/అర్ష్‌దీప్, షమి.ఇంగ్లండ్: డకెట్, సాల్ట్, బాంటన్, రూట్, బ్రూక్, బట్లర్ (కెప్టెన్), లివింగ్‌స్టోన్, కార్స్, ఆర్చర్, రషీద్, ఉడ్.పిచ్‌జిఈ వికెట్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. బౌండరీ విస్తీర్ణం కూడా పెద్దది. తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు కేవలం 237 మాత్రమే. అలాగే స్పిన్నర్లకు ఎక్కువగా అనుకూలిస్తుంటుంది. మంచు ప్రభావం ఎక్కువే. టాస్ గెలిచిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.మార్పులుంటాయా?సిరీసను ఇప్పటికే 2-0తో వశం చేసుకున్న భారత్ నామమాత్రమైన ఆఖరి మ్యాచ్ కోసం ఎలాంటి కూర్పుతో దిగనుందనే ఆసక్తి వ్యక్తమవుతోంది. చాంపియన్స్ ట్రోఫీ ముందు రిజర్వ్ బెంచ్ ఆటగాళ్లకు ప్రాక్టీస్ లభిస్తే బావుంటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో వికెట్ కీపర్ రిషభ్ పంత్, పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ సుందర్‌లను ఆడిస్తారా? అనేది వేచిచూడాల్సిందే. అయితే పంత్ జట్టులోకి రావాలంటే రాహుల్‌ను తప్పించాలి. అతనిప్పటికే ఆరో నెంబర్‌లో ఆడి ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ఇక అర్ష్‌దీప్, సుందర్‌లను కూడా ఆడించేందుకు కోచ్ గంభీర్ సిద్ధంగా ఉన్నాడా? లేడా? అనే విషయంలో స్పష్టత లేదు. ఇక స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫామ్ ఒక్కటే జట్టును ఆందోళనపరుస్తోంది. గాయంతో తొలి వన్డేకు దూరమైన అతను రెండో మ్యాచ్‌లో ఐదు రన్స్‌కే పరిమితమయ్యాడు. అంతకుముందు ఆసీస్ టూర్‌లోనూ విఫలమయ్యాడు. దీంతో నేటి మ్యాచ్ అతడికి అగ్నిపరీక్ష కానుంది. కెప్టెన్ రోహిత్ సూపర్ సెంచరీ టీమిండియాలో జోష్‌ను నింపింది. విరాట్ సైతం పరుగుల బాట పడితే చాంపియన్స్ ట్రోఫీ ముందు జట్టుకు తిరుగులేని ఆత్మవిశ్వాసం లభించినట్టవుతుంది. బౌలింగ్‌లో పేసర్లు హర్షిత్, షమిలతో పాటు స్పిన్నర్లు జడేజా, అక్షర్, వరుణ్ సమష్టిగా రాణిస్తున్నారు.

# ఇండియాలో టాప్ స్మాల్ బిజినెస్ ఐడియా ఇదే..



లోన్ చెల్లించే స్థోమత లేదా ? చేతిలో ఉన్న కొంచెం డబ్బుతోనే చిన్న బిజినెస్ ఏదైనా పెట్టుకోవాలని కోరుకుంటున్నారా.. అలాంటి వారికోసమే ఈ బిజినెస్ ఐడియా. పెట్టుబడి కూడా వేలల్లోనే. డబ్బు పోతుందనే భయమూ లేదు. వ్యాపారంలో పెట్టిన డబ్బు రెట్టింపు లాభాలతో తప్పకుండా మీ చేతికి తిరిగొస్తుంది. ఎందుకంటే, ఇండియాలో ఉన్న చిన్న వ్యాపారాల్లో ఇదే టాప్. మరి అదేంటో తెలుసుకోండి.

లోన్ చెల్లించే స్థోమత ఉండదు. కానీ ఇంటి దగ్గరే ఉంటూ ఏదైనా వ్యాపారం చేయాలనే ఆశ ఉంటుంది. అప్పు చేయకుండా చేతిలో ఉన్న కొంచెం డబ్బుతోనే జీవితంలో చిన్న స్థాయి వ్యాపారవేత్తగా స్థిరపడాలనే కోరిక మీలో ఉందా. మంచి ఆలోచన తెలిస్తే ఎంత కష్టమైనా పడేందుకు మేం సిద్ధం అనే ఆశయం ఉన్నవారి వారికోసమే ఈ బిజినెస్ ఐడియా. పెట్టుబడి కూడా వేలల్లోనే. డబ్బు పోతుందనే భయమూ లేదు. పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు లాభాలతో తప్పకుండా మీ చేతికి తిరిగొస్తుంది. ఎందుకంటే, ఇండియాలో ఉన్న చిన్న వ్యాపారాల్లో ఇదే టాప్. మరి అదెంటో తెలుసుకోండి. బిజినెస్ కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం కూడా లేదు.దేశంలో చాలా మంది యువత గ్రామాల్లోనే నివసిస్తుంటారు. సాధారణంగా పల్లెటూళ్లలో వ్యవసాయమే ప్రధానంగా జీవించే కుటుంబాలే ఎక్కువ. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద చదువులు చదివినా ఉద్యోగం లభించడం కష్టంగా మారింది. ఒకవేళ దొరికినా ఆఫీసు పని ఒత్తిడి, టార్గెట్ల మధ్య నలిగిపోతూ ఉండేవాళ్లు ఏదైనా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకోవాలని ఆశిస్తుంటారు. స్వయం ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఊళ్లో కాస్త స్థలం ఉంటే చాలు. వారికి మైక్రో ఫార్మింగ్ బెస్ట్ ఆప్షన్ అవుతుంది. ఎందుకంటే, నేడు ఎక్కువ మంది కల్తీ, రసాయనాలతో పండించిన పంటలు అనారోగ్యం పాలవుతున్నారు. పక్కా ప్లానింగ్ వేసుకుని ఈ బిజినెస్ స్టార్ట్ చేస్తే లాభాలు రావడం ఖాయం.మైక్రో ఫార్మింగ్ ప్రారంభించేందుకు కావలసినవి..మీ తాహతుని బట్టి రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకూ పెట్టుబడి పెట్టుకోవచ్చు.
ఎన్ని ఎకరాల్లో చేయాలనేది మీ స్థాయిని బట్టి నిర్ణయించుకోండి.స్థలం లేదు అనుకునే వారు మేడపై కూడా చేయవచ్చు.
ముల్లంగి, బ్రోకలీ, పొద్దుతిరుగుడు, బఠానీలు, కొత్తిమీర, క్యాబేజీ, ఉసిరికాయ పంటలు లాభసాటిగా ఉంటాయి. మార్కెట్ విషయంలో స్థానికంగా ముందుగానే మాట్లాడి ఉంచుకుంటే మేలు.

# భారీ నష్టాల నుంచి కోలుకుని.. స్వల్ప నష్టాలతో ముగిసి..




వివిధ దేశాలతో అమెరికా వాణిజ్య యుద్ధాల కారణంగా, అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొం టున్నా యి. స్టీల్, అల్యూ మినియంతో పాటు ఇతర ఉత్ప త్తులపై కూడా దిగుమతి సుంకం విధించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతుండడం, విదేశీ మదుపర్లు భారీగా అమ్మకాలకు దిగడం స్టాక్‌మార్కెట్ల సెంటిమెంట్‌ను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన సూచీలు బుధవారం ఉదయం కూడా అదే ధోరణిలో కొనసాగాయి. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నాయి. మంగళవారం ముగింపు (76, 293)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం వంద పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 950 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 388 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లు సాగించడంతో ఇంట్రాడే కనిష్టం నుంచి 1100 పాయింట్లు పైకి వచ్చింది. చివరకు 122 పాయింట్ల నష్టంతో 76, 171 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 800 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 26 పాయింట్ల నష్టంతో 23, 045 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ఏంజెల్ వన్, కామ్స్, సెయిల్, నాల్కో షేర్లు లాభాలను ఆర్జించాయి. ప్రెస్టేజ్ ఎస్టేట్, వొడాఫోన్ ఐడియా, గోద్రేజ్ ప్రాపర్టీస్, డీఎల్‌ఎఫ్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 131 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 76 పాయింట్ల లాభంతో రోజును ముగించింది.

# మార్కెట్లోకి నిషేధిత చైనా యాప్స్.. ఎంతకు తెగించార్రా




చైనా వాళ్ల ఫోకస్ ఎక్కువగా ఇండియాపైనే ఉంటుందని చెప్పవచ్చు. భారతీయులు వినియోగించే అనేక రకాల యాప్స్ సహా ఉత్పత్తులపై వ్యాపారాలు చేస్తూ దోచేస్తుంటారు. ఈ క్రమంలో భారత్ బ్యాన్ చేసిన పలు చైనా యాప్స్ మళ్లీ మార్కెట్లోకి వచ్చాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం. చైనా మాంజా నుంచి మొదలుకుని బొమ్మలు, పలు రకాల యాప్స్ పేరుతో ఇండియాలోకి ప్రవేశించి దోచేకునేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఇప్పటికే నిషేధించిన చైనా యాప్స్ మళ్లీ భారత మార్కెట్లోకి వచ్చాయి. అయితే 2020లో భారతదేశం భద్రతా ఆందోళనల కారణంగా దాదాపు 267 చైనీస్ యాప్‌లను నిషేధించింది. గల్వాన్ లోయలో చైనా భారత సరిహద్దు ఘర్షణ తర్వాత, దేశంలోని భద్రతా పరిస్థితులు బలహీనమైనాయని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. తర్వాత అనేక రోజులు ఈ యాప్స్ కనిపించకుండా పోయాయి.అయితే తాజాగా వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఈ యాప్‌లు వాటి అసలు రూపాన్ని మార్చుకుని, వేర్వేరు పేర్లతో తిరిగి మార్కెట్‌లో ప్రవేశించాయి. ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో గతంలో నిషేధంలో ఉన్న దాదాపు 36 యాప్‌లు ప్రస్తుతం డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లు కొన్ని అంగీకరించిన మార్పులతో తిరిగి రావడంతోపాటు వాటి అసలు గుర్తింపు, లోగో, బ్రాండింగ్, యాజమాన్యాన్ని మార్చుకున్నాయి. గేమింగ్, షాపింగ్, వినోదం, ఫైల్ షేరింగ్, కంటెంట్ సృష్టి వంటి విభాగాల్లో ఈ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.భారతదేశంలోకి తిరిగి వచ్చిన ముఖ్యమైన యాప్‌లుషీన్ రీ బ్రాండింగ్‌షీన్ ప్రఖ్యాత ఫ్యాషన్ రిటైలర్. ఇది తిరిగి భారత్‌లోకి వచ్చి, రిలయన్స్‌తో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకోవడంతో తన స్థానాన్ని దృవీకరించుకుంది. భారత ప్రభుత్వ అంగీకారంతో షీన్ అన్ని వినియోగదారుల డేటా ఇప్పుడు భారత్‌లోనే నిల్వ చేయబడుతుంది.

# చరిత్ర సృష్టించిన గిల్.. తోపుల వల్ల కానిది సాధించాడు



భారత వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. తోపులకే సాధ్యం కాని ఓ అరుదైన ఘనతను అతడు అందుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఆఖరి వన్డేలో గిల్ ఓ రేర్ ఫీట్ నమోదు చేశాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2500 పరుగుల మైలురాయిని అందు కున్న క్రికెటర్‌గా గిల్ రికార్డు క్రియేట్ చేశాడు. 50 ఇన్నింగ్స్‌ల్లో అతడు ఈ మైల్‌స్టోన్‌ను అందుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు బాదిన బ్యాటర్ల జాబితాలో ఇంత కుముందు వరకు సౌతాఫ్రికా లెజెండ్ హషీమ్ ఆమ్లా టాప్‌లో ఉండేవాడు. ఇప్పుడు అతడ్ని దాటే శాడు టీమిండియా ఓపెనర్.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న ఆఖరి వన్డేలో భారత్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ప్రస్తుతం 17 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 105 పరుగులతో ఉంది. శుబ్‌మన్ గిల్ (53 నాటౌట్), విరాట్ కోహ్లీ (49 నాటౌట్) క్రీజులో ఉన్నా రు. గిల్ వరుసగా మూడో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. చాన్నాళ్లుగా బ్యాడ్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న విరాట్ మంచి స్టార్ట్‌ను భారీ ఇన్నింగ్స్‌గా మలిచేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇద్ద రూ బౌండరీల మోత మోగిస్తున్నారు. ఒకవేళ చివరి వరకు బ్యాటింగ్ చేస్తే స్కోరు అల వో కగా 330 పరుగుల వరకు చేరుకోవచ్చు. గిల్, కోహ్లీలో ఒకరు ఆఖరు వరకు ఆడితే మరింత బిగ్ టార్గెట్ సెట్ చేయొచ్చు. వీళ్లకు తోడు మిడిలార్డర్ బ్యాటర్లు కూడా రాణిస్తే జట్టుకు తిరుగుండదు.

# టీమిండియాకు బిగ్ షాక్.. ఎంత పనాయె బుమ్రా




**న్యూఢిల్లీ:** చాంపియన్స్ ట్రోఫీ (సీటీ) ఆరంభానికి ముందే భారత జట్టుకు గట్టి ఝలక్ తగిలింది. వెన్ను నొప్పి నుంచి కోలుకోక పోవ డంతో స్టార్ పేసర్ బుమ్రా ఈ మెగా టోర్నీకి దూరమయ్యాడు. మంగళవారం రాత్రి ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా వెల్లడిం చింది. సిటీ కోసం తమ తుది జట్లను ప్రకటిం చేందుకు మంగళవారమే తుది గడువుగా ఉంది. దీంతో బుమ్రా స్థానంలో మరో పేసర్ హర్షిత్ రాణాను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో జరిగిన ఆఖరి టెస్టులో బుమ్రా గాయపడిన విషయం తెలిసిందే.అయితే తను ఇంకా మ్యాచ్ ఫిట్నెస్ సాధించలేదని బోర్డు పేర్కొం ది. బుమ్రా లేకపోవడంతో జట్టు బౌలింగ్ బలహీనంగా మారినప్పటికీ దేశవాళీ. ఐపీఎల్లో విశేషంగా రాణించిన రాజుపై సెలెక్టర్లు నమ్మక ముంచారు. మరోవైప ప్రాథమిక జట్టులో బైస్వాల్ ఉన్నప్పటికీ. అతడి స్థానంలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి సీటీ జట్టులో చోటు కల్పి ంచా రు. ఇక నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ ఆటగాళ్లలో సిరాజ్, దూవేలతో పాటు జైస్వాల్ ఉండనున్నాడు.

# సీనియర్ జట్టుకు వరల్డ్‌కప్ అందించాలి



**హైదరాబాద్ :** భారత సీనియర్ మహిళల జట్టుకు ప్రపంచకప్ అందించడమే తన ఆశయమని అండర్-19 టీ20 వరల్డ్‌కప్ స్టార్, హైదరాబాద్ యువ ఆల్‌రౌండర్ గొంగడి త్రిషా రెడ్డి వెల్లడించింది. మంగళవారం ఏఆర్‌కే ఫౌండేషన్ త్రిషను ఘనంగా సత్కరించింది. భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్, టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఏఆర్‌కే గ్రూప్ చైర్మన్ రామిరెడ్డి త్రిషపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్ మహిళల సీనియర్ కేటగిరీలో టీమిండియా ఇప్పటివరకు వన్డే, టీ20 వరల్డ్‌కపలను నెగ్గలేదు, ఆ వెలితిని తీర్చి ప్రపంచకప్ అందించడమే తన ఆశయమని త్రిష చెప్పింది. త్రిష వంటి క్రికెటర్లు అరుదుగా లభిస్తారని, ఆమె మరింత ఎత్తుకు ఎదగాలని గోపీచంద్ ఆకాంక్షించాడు. త్రిషను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది మహిళా క్రికెటర్లు అంతర్జాతీయ స్థాయికి చేరాలని ఎమ్మెస్కే సూచించాడు.

# సెమీసలో ముంబైగీవిదర్భ డిఫెండింగ్ చాంప్



**కోల్‌కతా:** డిఫెండింగ్ చాంప్ ముంబై, గతేడాది రన్నరప్ విదర్భతోపాటు గుజరాత్ రంజీ ట్రోఫీ సెమీసకు దూసుకెళ్లాయి. కెప్టెన్ రహానె (108) సెంచరీతో అదరగొట్టగా.. పేసర్ రాయ్‌స్టన్ డయాస్ (5/39) ప్రత్యర్థి వెన్ను విరవడంతో.. హరి యాణాతో క్వార్టర్స్‌లో ముంబై 152 పరుగుల తేడాతో గెలిచింది. ఆటకు నాలుగోరోజైన మంగళవారం ముంబై రెండో ఇన్నింగ్స్‌లో 339 పరుగులకు ఆలౌటై, 354 పరుగుల లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. ఛేదనలో హరియాణా 201 రన్స్‌కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315, హరియాణా 301 పరుగులు చేశాయి.తమిళనాడు ఘోర ఓటమి: మరో క్వార్టర్స్‌లో విదర్భ 198 రన్స్‌తో తమిళనాడును చిత్తు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో 272 పరుగులు చేసిన విదర్భ ప్రత్యర్థి ముందు 401 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. యశ్ రాథోడ్ (112) సెంచరీ చేశాడు. ఛేదనలో తమిళనాడు రెండో ఇన్నింగ్స్‌లో 202 రన్స్‌కే ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 353, తమిళనాడు 225 రన్స్ చేశాయి. ఈనెల 17 నుంచి జరిగే సెమీస్‌లో ముంబైతో విదర్భ తలపడనుంది.గుజరాత్ ఇన్నింగ్స్ విజయం: మరో క్వార్టర్స్‌లో గుజరాత్ జట్టు ఇన్నింగ్స్ 98 పరుగుల తేడాతో సౌరాష్ట్రను చిత్తు చేసింది.

# యూఎస్ ఓపెన్ 'మిక్స్‌డ్'లో మార్పులు



**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ క్రేజ్‌ను పెంచేందుకు నిర్వాహకులు వినూత్న ప్రయోగం చేయనున్నారు. మెయిన్ డ్రా ఆరం భానికి ఓ వారం ముందే పునర్ వ్యవస్థీకరించిన ఫార్మాట్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌ను నిర్వహి ంచను న్నారు. అంతేకాకుండా స్టార్ ప్లేయర్లను ఆకర్షిం చేందుకు ప్రైజ్‌మనీని భారీగా రూ. 8.67 కోట్లకు పెంచారు. యూఎస్ ఓపెన్ సింగిల్స్ మెయిన్ డ్రా ఈ ఏడాది ఆగస్టు 24న ఆరంభం కానుంది. అయితే, మిక్స్‌డ్ డబుల్స్‌ను మాత్రం రెండు రోజుల్లో ముగిసే విధంగా ఆగస్టు 19-20 తేదీల్లో షెడ్యూల్ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆర్టీసీ ఛైర్మన్ విచారణకు ఆదేశాలిచ్చినా అదే పునరావృతం



'తండేల్' సినిమాను పైరసీ భూతం వదలడం లేదు. ఈ సినిమాను పలాస నుంచి విజయవాడ వెళ్లిన ఆర్టీసీ బస్సులో ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఓసారి ఆర్టీసీ ఛైర్మన్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా ఆయన విచారణ చేపట్టాలని ఆదేశించారు. అయినా తాజాగా మరోసారి ఆర్టీసీ బస్సులో ఈ సినిమాను ప్రదర్శించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై నిర్మాత బన్ని వాసు మరో పోస్ట్ పెట్టారు. తండేల్ ప్రదర్శిస్తోన్న వీడియోను, ఆ బస్సు టికెట్‌ను షేర్ చేశారు. ఫిబ్రవరి 11న విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్లే బస్సులో ఈ సినిమాను ప్రదర్శించినట్లు చెప్పారు."మా సినిమా పైరసీని మరోసారి ప్రదర్శించారు. దీనివల్ల చిత్ర పరిశ్రమకు నష్టం వాటిల్లుతుంది. ఇది ఎంతోమంది క్రియేటర్స్ శ్రమను అగౌరవపరచడమే" అని బన్ని వాసు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బస్సుల్లో ఇలా పైరసీ సినిమా ఫుటేజ్‌లను ప్రదర్శించకుండా కఠినమైన సర్క్యులర్‌లను జారీ చేయాలని ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు విజ్ఞప్తి చేశారు. నాగచైతన్య సాయిపల్లవి నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'తండేల్'.

## బన్నీ రెడీనే.. గురుజీ ఎందుకింత ఆలస్యం..




అభిమానులు మాత్రం 'వాట్ నెక్స్ట్ బన్నీ' అంటూ చర్చలు మొదలుపెట్టారు. బన్నీ తదుపరి చిత్రం ఏంటి? అంటే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తోనే కదా అని సమాధానం వినిపించేది. ఆయన అదే పనిలో ఉన్నారనీ టాక్ నడిచేది. బన్నీ ఫ్యాన్స్ కూడా అదే అనుకున్నారు. ఇప్పుడు ఉన్నట్టుండి అట్లీ పేరు పైకి వచ్చింది. త్రివిక్రమ్ సినిమా కంటే ముందుగా, అట్లీ సినిమా మొదలవుతుందన్న ఓ గాసిప్ టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. బన్నీ – అట్లీ కాంబోలో ఓ సినిమా ఉంటుంది. అది చాలా కాలంగా వినిపిస్తోంది. కాకపోతే.. త్రివిక్రమ్ కంటే ముందే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలు తక్కువ.త్రివిక్రమ్ బన్నీ కోసం ఓ కొత్త తరహా కథ రాస్తున్నారు. స్పాన్ ఎక్కువ ఉన్న కథ ఇది. అందుకే ప్రీ ప్రొడక్షన్ కోసం త్రివిక్రమ్ సమయం తీసుకొంటున్నారు. విజువల్‌గా కొంత ప్రీ వర్క్ చేయాల్సిన అవసరం ఉన్న సినిమా ఇదని తెలుస్తోంది. మారుతున్న టెక్నాలజీని అర్థం చేసుకొని దానికి అనుగుణంగా సీన్స్ డిజైన్ చేయాలి. పైగా ఈ జోనర్ త్రివిక్రమ్‌కు పూర్తిగా కొత్త. అందుకే త్రివిక్రమ్ ఇంత టైమ్ తీసుకొంటున్నారని వినికిడి. ఒకసారి యాక్షన్ చెబితే నాన్ స్టాప్‌గా షూట్ చేస్తూనే ఉంటారు. మళ్లీ పోస్ట్ ప్రొడక్షన్‌కి టైమ్ పడుతుంది. బన్నీ కూడా త్రివిక్రమ్ సినిమా తొందరగా మొదలైతే బాగుంటుందని ఆశ పడుతున్నాడు. 'పుష్ప 2' తర్వాత.. తనకు ఇదే పర్‌ఫెక్ట్ సినిమా అవుతుందన్నది బన్నీ నమ్మకం. అందుకే.. త్రివిక్రమ్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఏక కాలంలో రెండు సినిమాలు చేయడం కష్టం.

## బాలీవుడ్ మేకర్స్‌కు ఆ సామర్థ్యం లేక కాదు

ఈ విషయంపై మరోసారి తన అభిప్రాయాలను షేర్ చేశారు. తాజాగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ "తీయగలిగే సత్తా ఉన్నా కూడా 'పుష్ప 2' వంటి చిత్రాలను బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్స్ రూపొందించలేకపోతున్నారు. పుష్ప వంటి చిత్రాలను తెరకెక్కించడానికి బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్స్‌కు సామర్థ్యం లేక కాదు. కానీ, వారు ఆ విధంగా ఆలోచించడం లేదు. దక్షిణాది, ఉత్తరాది.. ప్రేక్షకులు ఎక్కడైనా ఒక్కటే. సినిమాలే వారి మధ్య వ్యత్యాసం తీసుకువస్తాయి. అమితాబ్ బచ్చన్ హీరోగా రాణిస్తోన్న రోజుల్లో దక్షిణాది వారు హిందీ చిత్రాలను రీమేక్ చేసే వాళ్లు. సౌత్‌లో ఉన్న ఆనాటి అగ్రహీరోలందరూ రీమేక్ చిత్రాల్లో నటించిన వారే. సినిమాకు సంబంధించిన ఎన్నో విశేషాలను హిందీ చిత్ర పరిశ్రమ నుంచే దక్షిణాది వారు నేర్చుకున్నారు.కొంతకాలానికి మ్యూజిక్ కంపెనీలు వెలిశాయి. సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాయి. తమ సంస్థను ప్రమోట్ చేయడం కోసం సినిమాల్లోకి పాటలు తీసుకువచ్చాయి. అదే సమయంలో అమితాబ్ సుమారు ఐదేళ్లు విరామం తీసుకున్నారు. దాంతో చిత్ర పరిశ్రమ మ్యూజికల్ మూవీస్ వైపు వెళ్లింది.. 'మైనే ప్యార్ కియా', 'దిల్‌వాలే దుల్హానియా లేజాయేంగే' వంటి సినిమాలు పుట్టుకొచ్చాయి. ఇటీవల కొత్తతరం దర్శకులు వచ్చారు. బాంద్రా వంటి ఖరీదైన ప్రాంతాల్లో నివసిస్తూ.. విదేశీ చిత్రాలపై ఆసక్తి చూపిస్తున్నారు. అదే తరహా చిత్రాలను రూపొందిస్తున్నారు. ఆ విధంగా బాలీవుడ్ నెమ్మదిగా తమ మేకింగ్ స్టైల్ మర్చిపోయింది. మాస్ ఎంటర్‌టైనర్స్‌ను తెరకెక్కించడం మానేసింది. కతమ సంస్కృతి,చిత్రాలు రూపొందిస్తూనే ఉన్నారు.



# విజయ్, గౌతమ్ తిన్ననూరి టైటిల్ వచ్చేసింది



విజయ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమాకు 'కింగ్‌డమ్' అనే టైటిల్ ఖరారు చేసినట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.టైటిల్ తో పాటు బుధవారం నాడు టీజర్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సినిమా టీజర్ తెలుగు వెర్షన్‌కి జూనియర్ ఎన్టీఆర్, తమిళ వెర్షన్‌కి సూర్య, హిందీ వెర్షన్‌కి రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందించారు. ఈ ముగ్గురు స్టార్లు తమ గొంతుతో రోమాలు నిక్కబొడుచుకునేలా చేసి, టీజర్‌ను మరో స్థాయికి తీసుకువెళ్లారు."కింగ్‌డమ్' చిత్రానికి విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి పనిచేస్తున్నారు. సినిమాని వేరే స్థాయికి తీసుకొని వెళ్ళడానికి తన వైపు నుంచి నూటికి నూరు శాతం కృషి చేస్తున్నారు. విజయ్ సినిమాకి సంబంధించిన ఏదైనా అప్డేట్ వస్తే, దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టి ఉండటం సహజం. 'కింగ్‌డమ్' టీజర్ విడుదల తేదీ ప్రకటన వచ్చిన దగ్గర నుంచి, ఈ టీజర్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని దేశవ్యాప్తంగా అందరూ ఎదురుచూశారు. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా టీజర్ కట్టిపడేసింది" అని నిర్మాతలు అన్నారు'జెర్సీ'వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న చిత్రమిది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండను పూర్తిగా సరికొత్త అవతార్‌లో చూపిస్తున్నారు. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ తనదైన నేపథ్య సంగీతంతో మరోసారి కట్టిపడేశారు. టీజర్ లో విజయ్ పాత్రను దర్శకుడు చూపించిన తీరు, దానిని తన సంగీతంతో అనిరుధ్ మరో స్థాయికి తీసుకువెళ్లిన తీరు అద్భుతం. ఛాయాగ్రాహకులు జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ తమ కెమెరా పనితనంతో చిత్రానికి మరింత అందం తీసుకు రాబోతున్నారు. ఈ సినిమాకి ఎడిటర్ గా నవీన్ నూలి, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. 2025, మే 30వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో 'కింగ్‌డమ్' విడుదల కానుంది. సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# సీన్ రివర్స్ ఓటీటీ తర్వాత థియేటర్స్



సహజంగా మన సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయిన తర్వాత ఓటీటీలో విడుదల అవుతుంటాయి, అది కూడా మూడు, నాలుగు వారాల తర్వాత. కానీ చిత్రంగా ఇప్పుడో కొత్త ట్రెండ్ మొదలైంది. సినిమాలు థియేటర్లలో కాకుండా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యి... ఆపైన థియేటర్లలో సందడి చేసే కల్చర్ మొదలైంది. ఈ యేడాది జనవరి 3న 'ఎవోల్' మూవీ థియేటర్లలోకి వచ్చింది. నిజానికి ఈ మూవీ గత యేడాది ఆహాలో స్ట్రీమింగ్ అయ్యింది. పరమ బూతు చిత్రంగా పేరు తెచ్చుకున్న ఈ సినిమాను థియేటర్లలో జనాలు చూడరని నిర్ణయించుకున్న దర్శక నిర్మాత దానిని అప్పట్లో ఓటీటీలో పెట్టేశారు. అయితే... ఆశ చావకన్నట్టుగా మొన్న జనవరిలో దీనిని ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో రిలీజ్ చేశారు. బట్ ఫలితం వారు ఊహించినట్టుగానే జరిగింది. జనాలు 'ఎవోల్' మూవీని తిరస్కరించారు.ఇప్పుడు అదే తరహాలో ఐదేళ్ళ క్రితం ఓటీటీలో విడుదలైన 'కృష్ణ అండ్ హిజ్ లీల' మూవీ పేరు మార్చుకుని థియేటర్లలో ఫిబ్రవరి 14న వేలంటైన్స్ డే కానుకగా రాబోతోంది. ఓటీటీకి సెన్సార్ ఉండదు కాబట్టి... అప్పట్లో దర్శక నిర్మాతలు తమకు నచ్చిన రీతిలో ఈ మూవీని తీసేసి వ్యూవర్స్ మీదకు వదిలేశారు. కానీ థియేట్రికల్ రిలీజ్ అనేసరికీ ఆ పప్పులు ఉడకవు. అందుకే సెన్సార్ చేయిస్తే... ముందు వేటు మూవీ టైటిల్ మీద పడింది. 'కృష్ణ అండ్ హిజ్ లీల' అనే టైటిల్ ను అడల్ట్ కంటెంట్ ఉన్న ఈ సినిమాకు ఇవ్వడానికి వారు ససేమిరా అన్నారు. దాంతో ఈ మూవీ పేరును 'ఇట్స్ కాంప్లికేటెడ్' గా మార్చారు. అలానే సెన్సార్ నిబంధనలకు అనుసరించి, అన్నింటికి ఆమోదం తెలిపాక... ఇప్పుడు ఈ సినిమా థియేటర్లలోకి రావడానికి అనుమతి లభించింది.సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' చిత్రాలు ఘన విజయం సాధించడంతో అతను హీరోగా నటించిన 'ఇట్స్ కాంప్లికేటెడ్'ను ఇప్పటికే నెట్ ఫ్లిక్స్, ఆహాలో చూసిన... జనాలు థియేటర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని చిత్ర నిర్మాత రానా భావిస్తున్నారు. కాస్త రిస్క్ తీసుకుని రిలీజ్ చేస్తే పెట్టిన ఖర్చులు వెనక్కి వస్తాయని నమ్ముతున్నారు. ఇందులో హీరోయిన్లుగా నటించిన శ్రద్ధ శ్రీనాథ్ సీరత్ కపూర్ ఇప్పుడు వెండితెరపై ఓ వెలుగు వెలుగుతున్నారు. సంక్రాంతి కానుకగా తెచ్చుకుంది.

## అందుకే రామ్‌చరణ్‌తో అలా అంటుంటా..




ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత–మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మా ఆనందం' ప్రియ వడ్లమాని ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి హాజరయ్యారు. తాత–మనవడి నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కడంతో ఈ ఈవెంట్‌లో బ్రహ్మానందం, చిరంజీవి వారి తల్లిదండ్రులు, తాతయ్యల గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నారు.చిరంజీవి మాట్లాడుతూ "మా తాతయ్య పేరు రాధాకృష్ణ నాయుడు. ఆయన చాలా దానధర్మాలు చేసేవారు. ఆ మంచి బుద్ధి నాకు కొంచెం వచ్చింది. ఇక రామ్ చరణ్ తాతయ్య అంటే మా నాన్న విషయానికొస్తే చాలా అందగాడు. ఆయన గ్లామర్ మాకెవ్వరికీ రాలేదు. ఆయన మా హీరో. అలాగే క్లీంకార తాతయ్య (చిరంజీవి) గురించి చెప్పాలంటే.. ఇంట్లో ఉన్నప్పుడు నాకు మనవరాళ్లతో ఉన్నట్లు ఉండదు. ఏదో లేడీస్ హాస్టల్ వార్డెన్‌లా ఉంటుంది. చుట్టూ ఆడపిల్లలు. అందుకే అబ్బాయిని కనమని రామ్‌చరణ్‌ను అడుగుతుంటాను. మన వారసత్వం కొనసాగాలని అంటుంటా" అని సరదాగా అన్నారు.

## హద్దులు దాటిన స్రవంతి చొక్కారపు, ఆ పార్ట్‌తో పాటు ఇన్నర్ వేర్ మొత్తం బయటపెట్టడంతో



స్రవంతి చొక్కారపు..సినీ అభిమానులకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో అమ్మడు పేరు మార్మోగిపోతోంది. అందానికి అందం..టాలెంట్‌కు టాలెంట్ రెండు స్రవంతి సొంతం. ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌లో యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టిన స్రవంతి... వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో జరిపిన ఓ ఇంటర్వ్యూతో లైఫ్ లైన్లోకి వచ్చింది.ఆ తర్వాత పుష్ప విడుదల సమయంలో చిత్ర యూనిట్‌తో చేసిన ఇంటర్వ్యూ స్రవంతి కెరీర్‌ను ఒక్కసారిగా మలుపు తిప్పింది. హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్‌లను స్రవంతి ఇంటర్వ్యూ చేసింది. ఆ సమయంలో ఆమె మాట్లాడిన రాయలసీమ యాసకు వీరిద్దరూ ఫిదా అయ్యారు. రాయలసీమ సినిమాలు తీస్తే కచ్చితంగా స్రవంతి రిఫరెన్స్ తీసుకుంటామని చెప్పడంతో ఓవర్ నైట్ స్టార్‌గా స్రవంతి మారిపోయింది. ఆ తర్వాత పలు షోలకు యాంకరింగ్ చేస్తూ తన పాపులారిటీని మరింత పెంచుకుంది. గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? తనకు వచ్చిన ఈ క్రేజ్‌తో బిగ్‌బాస్‌లో కూడా అడుగుపెట్టింది ఈ హాట్ బ్యూటీ. ఇక సోషల్ మీడియాలో అమ్మడు చేసే రచ్చ కాదు.

# ఒక్కడు చాలు అంటున్న విశ్వక్ సేన్.. ఎవరు అతను.. ఏంటా స్టోరీ ?




టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక సేన్ గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తనకంటూ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకున్నారు. 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న విశ్వక్ ఆ తర్వాత ఫలక్ నామా దాస్ మూవీతో ప్రేక్షకుల్లో మంచి మాస్ ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ఇక ఆ తర్వాత హిట్, పాగల్, అశోక వనంలో అర్జున కళ్యాణం, దాస్ కా దమ్కీ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సహా పలు సినిమాలతో ప్రేక్షకుల్లో తనకంటూ ఒక ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకోగలిగారు.ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న విశ్వక్ సేన్ హీరోగా నటించిన 'లైలా' చిత్రం రిలీజ్ కి రెడీ అయ్యింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ లైలా అనే లేడీ గెటప్‌లో కనిపించబోతుండడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్, సాంగ్స్ కి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే రీసెంట్ గా జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆ ఈవెంట్ లో 30 ఇయర్స్ పృథ్వీ పలు కీలక వ్యాఖ్యలు చేయడంతో సినిమాని బ్యాన్ చేయాలంటూ పెద్దఎత్తున ట్వీట్స్ చేశారు. ఈ సినిమా విషయంలో వివాదాలు వద్దు అని.. క్షమించాలని మీడియా ఎదిత విశ్వక సారీ కూడా చెప్పారు.సాధారణంగా సెలబ్రిటీలకు బాడీగార్డ్‌లు, బౌన్సర్లు ఉంటారు. పబ్లిక్‌లోకి వెళ్లినప్పుడు చెప్పాలి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861